


https://www.sreechakranews.com

# శ్రీచక్ర

SREECHAKRA TELUGU DAILY




సంపుటి 10 | సంచిక 89 | కర్నూలు | బుధవారం 23 ఏప్రిల్ 2025 | పేజీలు : 08 | వెల రూ. 5.00

Published from Kurnool... Circulated by Andhra Pradesh, Telangana & New delhi

# ప్రజాస్వామ్యంలో పార్లమెంట్ సుప్రీమ్

### రాష్ట్రపతిని నిర్దేశించే అధికారం సుప్రీంకులేదు
### తన వ్యాఖ్యలను సమర్థించుకున్న ఉపరాష్ట్రపతి



న్యూఢిల్లీ,ఏప్రిల్22(శ్రీచక్ర) : చట్టాలు చేయడం, సమస్యలు చర్చించడం ద్వారా పార్లమెంట్ మన ప్రజాస్వామ్యంలో అత్యున్నతమైన సంస్థ అని ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌కర్ అన్నారు. అన్నింటికీ పార్లమెంటును మించినది ఏదీ లేదని.. పార్లమెంటే అత్యున్నతమైనదని ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌కర్ అన్నారు. ఇటీవల సుప్రీంకోర్టు రాష్ట్రాల గవర్నర్లు అసెంబ్లీ ఆమోదించిన బిల్లులను తొక్కిపెట్టడంపైన ఆగ్రహం వ్యక్తం చేసింది. గవర్నర్లు గానీ, రాష్ట్రపతి గానీ శాసనసభ ఆమోదించిన బిల్లులను నిర్దేశ గడువులోపే పరిశీలించి ఆమోదించాలని తీర్పునిచ్చింది. గవర్నర్ రాష్ట్రపతికి బిల్లులని పంపినా.. మూడు నెలలోపే ఆ బిల్లులను క్లియర్ చేయాలని సుప్రీంకోర్టు ఆదేశించింది. తమిళనాడుకు చెందిన బిల్లులపై సుప్రీంకోర్టు చేసిన కీలక వ్యాఖ్యలపై ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌కర్ స్పందించారు. పార్లమెంటే సుప్రీం అని..రాష్ట్రపతి విధులకు సంబంధించి ఆదేశాలు ఇచ్చే అధికారం న్యాయవ్యవస్థకు లేదని వ్యాఖ్యానించారు. ఆయన చేసిన ఈ వ్యాఖ్యలపై విమర్శలు వెల్లువెత్తాయి. తాజాగా విమర్శలపై మరోసారి ఆయన స్పందించారు. తాను అన్న వ్యాఖ్యలకు కట్టు-బడి ఉన్నట్లు చెప్పుకొచ్చారు. మంగళవారం ఢిల్లీ యూనివర్సిటీలో జరిగిన ఓ కార్యక్రమంలో జగదీప్ ధన్‌కర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇటీవల సుప్రీంకోర్టు తీర్పుపై తాను చేసిన వ్యాఖ్యలపై వస్తున్న విమర్శలపై స్పందించారు. రాజ్యాంగ వ్యవస్థ ప్రకారం తాను మాట్లాడిన ప్రతి మాట.. అత్యున్నతమైన జాతి ప్రయోజనాలతో చేసిందే అని అన్నారు. పార్లమెంటే అత్యున్నతమైనది.. న్యాయవస్థ 'సూపర్ పార్లమెంట్' పాత్రను పోషించలేదు, కార్యనిర్వాహక వర్గంలోకి ప్రవేశించలేదు అని అన్నారు. ఈ మేరకు దేశ సర్వోన్నత న్యాయస్థానంపై ఉప రాష్ట్రపతి, రాజ్యసభ ఛైర్మన్ జగదీప్ ధన్‌ఖర్ మరోసారి తీవ్ర వ్యాఖ్యలు చేశారు. సుప్రీంకోర్టు కంటే పార్లమెంటే ఎక్కువ అని వ్యాఖ్యానించారు. రాజ్యాంగ పరమైన అంశాల్లో ఎన్నికైన ప్రజాప్రతినిధులే అల్టిమేట్ మాస్టర్స్ అని పేర్కొన్నారు. పార్లమెంట్ కంటే అత్యుత్తమమైంది ఉందని రాజ్యాంగంలో ఎక్కడా లేదన్నారు. పార్లమెంటే అన్నింటికీ సుప్రీం అని తేల్చి చెప్పారు. ఇందిరాగాంధీ విధించిన ఎమర్జెన్సీ సమయంలో ప్రాథమిక హక్కుల ఉల్లంఘన జరిగిందని గుర్తుచేశారు. ఇటీవల బిల్లుల విషయంలో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు వివాదంగా మారింది. నిర్ణీత గడువులోగా రాష్ట్రపతి సమ్మతి తెలపాలని తీర్పు ఇచ్చింది. అంతేకాకుండా వక్ఫ్ చట్టం తదుపరి విచారణ వరకు వాయిదా వేసింది. ఈ నిర్ణయాలే అధికార పెద్దలకు కోపం పుట్టించింది. ఉప రాష్ట్రపతి దగ్గర నుంచి బీజేపీ నేతలంతా సుప్రీం ధర్మాసనంపై విరుచుకు పడుతున్నారు. సుప్రీంకోర్టే ఆదేశాలు ఇస్తే.. ఇక పార్లమెంట్ మూసేసుకోవడం బెటర్ అంటూ ధ్వజమెత్తారు. ఇక బీజేపీ నేతల వ్యాఖ్యలను కాంగ్రెస్ ఖండించింది. సుప్రీంకోర్టును బీజేపీ నేతలు బెదిరిస్తున్నారంటూ ఆరోపించారు.

# అమిత్ షాతో భేటీ అయిన సీఎం చంద్రబాబు



న్యూఢిల్లీ:(శ్రీచక్ర) ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఢిల్లీ లో పలువురు కేంద్ర మంత్రులను కలుస్తూ బిజీ బిజీగా ఉన్నారు. కేంద్ర మంత్రులతో రాష్టానికి సంబంధించిన పలు కీలక అంశాలపై చర్చిలు జరుపుతున్నారు. మంగళవారం ఉదయం కేంద్ర హోంమంత్రి అమిత్ షా తో సీఎం చంద్రబాబు నాయుడు భేటీ అయ్యారు. రాష్ట్రానికి సంబంధించిన పలు కీలక అభివృద్ధి అంశాలపై చర్చలు జరిపారు.అంతకుముందు కేంద్ర జల శక్తి మంత్రి సిఆర్ పాటిల్‌తో చంద్రబాబు భేటీ అయ్యారు. పోలవరం ప్రాజెక్టు, నిధులు ఇతర అంశాలపై సుదీర్ఘంగా ఆయనతో చర్చించారు. సిఆర్ పాటిల్‌తో భేటీ అనంతరం కేంద్ర న్యాయశాఖ సహాయ మంత్రి అర్జున్ రామ్ మెగావాల్‌తో సీఎం చంద్రబాబు నాయుడు సమావేశమయ్యారు. ఈ భేటీలో బాబుతో పాటు కేంద్ర మంత్రులు రామ్మోహన్ నాయుడు,పెమ్మసాని, ఏపీ ఎంపీలు పాల్గొన్నారు. తర్వాత కేంద్ర వాణిజ్య శాఖ మంత్రి పీయూష్ గోయల్‌తో చంద్రబాబు భేటి అయ్యారు. ఏపీ రాష్ట్రానికి సంబంధించిన పలు అంశాలపై ఆయనతో చర్చలు జరిపారు. దాదాపు గంటపాటు పీయూష్ గోయల్‌తో చంద్రబాబు చర్చలు జరిపారు.

చంద్రబాబుకు ఘన స్వాగతం

కాగా ముఖ్యమంత్రి చంద్రబాబు విదేశీ పర్యటన ముగించుకుని ఢిల్లీ చేరుకున్నారు. సోమవారం అర్ధరాత్రి దాటిన తర్వాత ఢిల్లీ విమానాశ్రయంలో దిగారు. అక్కడి నుంచి తన అధికారిక నివాసం 1 జన్‌పథ్‌కు చేరుకుని, రాత్రి అక్కడే బస చేశారు. మంగళవారం ఆయన పలువురు కేంద్ర మంత్రులను కలుస్తూ బిజీ బిజీగా ఉన్నారు. ఢిల్లీ విమానాశ్రయంలో సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేష్‌కు ఘనస్వాగతం లభించింది. కేంద్ర మంత్రి కె.రామ్మోహన్ నాయుడు, టీడీపీ పార్లమెంటరీ నేత లావు శ్రీకృష్ణదేవరాయలు, ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు వారికి? స్వాగతం పలికారు. అప్పలనాయుడు, ఆయన సతీమణి ప్రభా నాయుడు అరసవెల్లి సూర్యనారాయణ స్వామి దేవస్థానం తీర్థప్రసాదాలు అందజేశారు.

# ఏపీలో పెరుగుతున్న ఎండలు..

### ఏపీ ప్రభుత్వం హెచ్చరిక






అమరావతి(శ్రీచక్ర) : వాతావరణ మార్పులకు తగ్గట్లుగా అధికార యంత్రాంగం సంసిద్ధంగా ఉండాలని హోం మంత్రి, విపత్తు నిర్వహణ శాఖ మంత్రి వంగలపూడి అనిత అన్నారు. ఇవాళ(మంగళవారం) తాడేపల్లిలోని విపత్తు నిర్వహణ సంస్థ కార్యాలయంలో హోంమంత్రి అనిత సమీక్ష సమావేశం నిర్వహించారు. ఏపీలో ఎండలు, వడగాలులు తీవ్రతపై అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. వేసవిలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అధికారులను హోంమంత్రి అనిత అప్రమత్తం చేశారు. వడగాల్పులు, రాబోయే వర్షాకాలానికి సంసిద్ధతపై చర్చించారు. వడదెబ్బ కారణంగా ఏ ఒక్క ప్రాణం పోకూడదని మంత్రి అనిత అన్నారు.ఈ సందర్భంగా మంత్రి అనిత మీడియాతో మాట్లాడారు. ప్రణాళికతో సమయం నిర్దేశించుకుని ముందుకెళ్లాలని అధికారులకు సూచించారు. రాబోయే రోజుల్లో ఉష్ణోగ్రతలు పెరిగి వడగాల్పులు ఎక్కువగా ఉండే అవకాశం ఉందని హెచ్చరించారు. గతేడాది నంద్యాలలోని గోస్పాడులో అత్యధికంగా 47.7డిగ్రీల ఉష్ణోగ్రత నమోదు అయిందని తెలిపారు. రోజురోజుకూ ఉష్ణోగ్రతలు పెరుగుతున్న నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. 2025 ఏప్రిల్‌లో పల్నాడు జిల్లా నరసరావుపేటలో 43.7 డిగ్రీల అత్యధిక ఉష్ణోగ్రత నమోదైందని చెప్పారు. 2014,15,16 సంవత్సరాల్లో అత్యధికంగా 49.1, 50.3, 48.6 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైందని మంత్రి అనిత అన్నారు.అలాగే తాగునీటి అవసరాలపై హోంమంత్రి అనిత ఆరా తీశారు. పట్టణ ప్రజలకు తాగునీటి ఇబ్బందులు లేకుండా అప్రమత్తంగా ఉన్నామని సీడీఎంఏ డైరెక్టర్ సంపత్ తెలిపారు. వందరోజుల యాక్షన్ ప్లాన్‌తో ముందుకెళున్నట్లు సీడీఎంఏ డైరెక్టర్ సంపత్ చెప్పారు. రాబోయే రోజుల్లో వడగాల్పులకు గల అవకాశాలపై హోంమంత్రి అనిత ఆరా తీశారు. సమ్మర్ స్టోరేజ్ ట్యాంకుల్లో నీరు నిల్వ చేసినట్లు ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు తెలిపారు. నీటి కష్టాలు లేకుండా ఏర్పాట్లు చేసినట్లు వెల్లడించారు. పాఠశాలల్లో నీటితో పాటు, ఎన్జీవో, విరాళాల ద్వారా మజ్జిగ పంపిణీ చేస్తున్నామని చెప్పారు. వడగాల్పుల ద్వారా వడదెబ్బ బారిన పడిన వారి చికిత్స కోసం 5,145 పడకలను, 768 అంబులెన్సులు, సిద్ధం చేయడమే కాకుండా వైద్యులకు తగిన శిక్షణ ఇచ్చి అప్రమత్తంగా ఉంచినట్లు వైద్యాశాఖ అధికారి వెల్లడించారు.

# కూటమి ప్రభుత్వంపై వైఎస్ జగన్ సంచలన వ్యాఖ్యలు



అమరావతి:(శ్రీచక్ర) ఏపీలో ఒక భయాన్ని సృష్టించడానికి కూటమి ప్రభుత్వం ప్రయత్నిస్తోందని వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆరోపించారు. ప్రజాసమస్యలు, అన్యాయాలు, అక్రమాలు, అవినీతి గురించి ప్రజల్లోకి రాకుండా ఈ ప్రభుత్వం తాపత్రయం పడుతోందని విమర్శించారు. పీఏసీ సమావేశంలో వైసీపీ అధినేత జగన్ పాల్గొని మాట్లాడారు. సీనియర్ ఐపీఎస్ అధికారి ఆంజనేయులను అరెస్టు చేయడం పరాకాష్టకు నిదర్శనమని వైఎస్ జగన్మోహన్ రెడ్డి అన్నారు.ఇదే కేసులో మరో ఇద్దరు పోలీసుల అధికారుల పట్ల ప్రభుత్వం తీరును కోర్టు తప్పుబట్టిందని వైసీపీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి గుర్తుచేశారు. మొదటిసారిగా ఇలాంటి దుర్మార్గాలు చూస్తున్నానని అన్నారు. చరిత్రలో తొలిసారిగా ఒక మనిషిని ఇబ్బంది పెట్టడానికి, ఇరికించడానికి సాక్ష్యాలు సృష్టిస్తున్నారని .. దీనికోసం మనుషులను భయపెడుతున్నారని ఆరోపించారు. వారిని ప్రలోభపెట్టి, భయపెట్టి, తప్పుడు సాక్ష్యాలు సృష్టిస్తున్నారని చెప్పారు. ఈ రాష్ట్రం ఎటువైపు వెళ్తుందో అర్థం కావడంలేదని.. వ్యవస్థలన్నీ దిగజారిపోతున్నాయని విమర్శలు చేశారు. ఒక దుర్మార్గపు సంప్రదాయాలకు తెరలేపుతున్నారని ఆరోపించారు. ఈ ప్రభుత్వం ఇలా పోతే రాష్ట్రంలో అరాచకం తప్ప ఏమీ కనిపించదని వైఎస్ జగన్మోహన్ రెడ్డి అన్నారు.'మన లోక్‌సభ సభ్యుడు మిథున్‌ను టార్గెట్ చేసి, ఎలాగైనా ఇరికించాలని ప్రయత్నిస్తున్నారు. తన కాలేజీ రోజుల్లో చంద్రబాబును పెద్దిరెడ్డి ఎదిరించారు కాబట్టి, చంద్రబాబు పెద్దిరెడ్డి కుటుంబంపై కక్ష పెంచుకున్నాడు. లేని ఆరోపణలు సృష్టించి, తప్పుడు సాక్ష్యాలు పెట్టి.. వారిని ఇబ్బంది పెడుతున్నారు. చంద్రబాబు హయాంలో జరిగిన లిక్కర్ స్కాంపై సీఐడీ గతంలో కేసు కూడా పెట్టింది.. మరి ఏది స్కాం.. ప్రభుత్వం అన్యాయలను గట్టిగా ప్రయత్నించాలి. లిక్కర్ అమ్మకాలు తగ్గిస్తే లంచాలు ఇస్తారా.. లేదా అమ్మకాలు పెంచితే లంచాలు ఇస్తారా. లిక్కర్ విధానం విప్లవాత్మకమైనది. ప్రైవేటు దుకాణాలు తీసేసి, ప్రభుత్వమే నిర్వహించింది.. అమ్మకాల సమయాలను తగ్గించింది. లిక్కర్ టాక్సులు పెంచాం, దీనివల్ల రేట్లు పెరిగాయి, అమ్మకాలు తగ్గాయి. మరి ఎవరి హయాంలో స్కాంలు జరిగాయి. దేన్నీ వదిలిపెట్టడం లేదు. వైసీపీ మీద బురదజల్లి, డైవర్షన్ పాలిటిక్స్‌కు పాల్పడుతున్నారు. రోమన్ రాజుల కాలంలో గ్లాడియేటర్‌లను పెట్టి? గ్యాలరీల్లో ప్రజలను పెట్టి, మనుషులను చంపుకునే పోటీలు పెట్టేవారు. వినోదం కింద రోజుకో దుర్మార్గమైన ఆటలు పెట్టి.. ప్రజలను అందులో మునిగేలా చేసేవారు. దీనివల్ల ప్రజలు తమ కష్టాలను, బాధలను వదిలేస్తారని అభిప్రాయం. విశాఖలో రూ.3వేల కోట్ల భూమిని ఊరు, పేరులేని కంపెనీకి రూపాయికే కట్టబెట్టారు' అని వైసీపీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి షాకింగ్ కామెంట్స్ చేశారు.'లులూ గ్రూపునకు రూ.1500 నుంచి 2000 కోట్ల విలువైన భూమిని కట్టబెట్టారు. రాజధానిలో నిర్మాణపు పనుల అంచనాలను విపరీతంగా పెంచి దోచేస్తున్నారు. అప్పటి రేట్లతో పోలిస్తే సిమెంటు, స్టీల్ రేట్లు పెరిగాయి. రూ.36 వేల కోట్ల పనులను ఇప్పుడు రూ. 77 వేలకు పెంచారు. జ్యుడిషియల్ ప్రివ్యూ, రివర్స్ టెండరింగ్ తీసేశారు. మొబిలైజేషన్ అడ్వాన్స్‌లు తీసుకువచ్చారు. ఇంత దోపిడీని గతంలో ఎప్పుడూ చూడలేదు. గతంలో మనం చేసినట్లుగా ఎందుకు బటన్‌లు నొక్కలేదని అడిగాను. బటన్‌లు నొక్కితే చంద్రబాబు లాంటివారికి ఏమీ రాదు. ప్రజల ఖాతాలకే నేరుగా వెళ్తోంది. అందుకనే చంద్రబాబు బటన్‌లు నొక్కడం లేదు. రాష్ట్రానికి సంబంధించిన ఆదాయాలు తగ్గిపోతున్నాయి. దేశవ్యాప్తంగా ఆదాయాలు పెరుగుతున్నాయి. ప్రభుత్వ పెద్దల జేబుల్లో ఆదాయాలు పెరుగుతున్నాయి. ఏదైనా ముఖ్యమైన ప్రజలకు సంబంధించిన సమస్య బయటకు వచ్చిందంటే, వెంటనే చంద్రబాబు డైవర్ట్ చేస్తున్నారు. ఏమిలేకపోతే.. జగన్‌మీద ఎవరో ఒకర్ని తీసుకు వచ్చి మాట్లాడిస్తున్నాడు. లేకపోతే ఎవరో ఒకర్ని అరెస్టు చేయిస్తున్నారు. ప్రజల నోటిలోకి నాలుగేళ్లు ఇప్పుడు ఎందుకు పోవడం లేదు. గత ప్రభుత్వ పథకాలన్నీ ఎందుకు రద్దుచేశారు. సూపర్ సిక్స్, సూపర్ సెవెన్ హామీలు ఏమయ్యాయి. ఆరోగ్యశ్రీ పూర్తిగా ఎత్తివేశారు. రూ. 3500 కోట్ల బకాయిలు ఎందుకు పెట్టారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ ఇవ్వడం లేదు. ప్రతి క్వార్టర్‌కు రూ. 700 కోట్లు ఇవ్వాలి. ఫీజు రీయింబర్స్‌మెంట్, వసతీ దీవెన కింద రూ.3900 కోట్ల బకాయిలను గత ఏడాది పెట్టారు. ఇప్పుడు ఈ ఏడాది ప్రారంభమైంది. మళ్లీ ఈ ఏడాది ఫీజు రీయింబర్స్‌మెంట్ కలుపుకుంటే రూ.7వేల కోట్లకు గాను రూ. 700 కోట్లు ఇచ్చారు. ఏ రైతుకు గిట్టుబాటు ధరలేదు. పెట్టుబడి సహాయం లేదు.

# యుపిఎస్‌సి ఫలితాల్లో సత్తా చాటిన తెలుగు విద్యార్థులు





దేశవ్యాప్తంగా లక్షలాది మంది అభ్యర్థులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న యుపిఎస్‌సి సివిల్ సర్వీసెస్ పరీక్ష (సిఎస్‌ఇ) 2024 తుది ఫలితాలు వెలువడ్డాయి. యుపిఎస్‌సి ఈ మేరకే మంగళవారం అధికారిక ప్రకటన విడుదల చేసింది. ఈ ఫలితాల్లో 1009 మందిని యుపిఎస్‌సి ఎంపిక చేయగా వారిలో 725 మంది పురుషులు, 284 మంది మహిళలు ఉన్నారు. జనరల్ కేటగరీలో 335 మంది, ఇడబ్లుఎస్ నుంచి 109 మంది, ఒబిసి నుంచి 318 మంది, ఎస్‌సి కేటగరీ నుంచి 160 మంది, ఎస్‌టి కేటగరీ నుంచి 87 మంది ఎంపిక అయ్యారు. జాతీయ స్థాయిలో టాప్ 10 ర్యాంకర్ల జాబితాను కూడా యుపిఎస్‌సి ప్రకటించింది. వారిలో శక్తి దుబే, హర్షిత గోయల్, డోంగ్రే అర్చిత్ పరాగ్, షా మార్గి చిరాగ్, ఆకాశ్ గార్గ్, కోమల్ పూనియా, ఆయుషి బన్సల్, రాజ్‌కృష్ణ ఝా, ఆదిత్య విక్రమ్ అగర్వాల్, మయాంక్ త్రిపాఠి ఉన్నారు. ఈ ఫలితాల్లో తెలుగు రాష్ట్రాలకు చెందిన విద్యార్థులు తమ సత్తా చాటారు.సాయి శివాని 11వ ర్యాంకుతో సత్తా చాటగా, బన్నా వెంకటేశ్ 15వ ర్యాంకు, అభిషేక్ శర్మ 38వ ర్యాంకు, రావుల జయసింహా రెడ్డి 46వ ర్యాంకు, శ్రవణ్ కుమార్ రెడ్డి 62వ ర్యాంకు, సాయి చైతన్య జాదవ్ 68వ ర్యాంకు, ఎన్ చేతనరెడ్డి 110వ ర్యాంకు, చెన్నంరెడ్డి శివగణేశ్ రెడ్డి 119వ ర్యాంకు సాధించారు. టాపర్ శక్తి దుబే అలహాబాద్ విశ్వవిద్యాలయం నుంచి బయోకెమిస్ట్రీలో బిఎస్‌సి పట్టా పొందారు. ఆమె తన ఆప్షనల్ సబ్జెక్టుగా పొలిటికల్ సైన్స్, ఇంటర్నేషనల్ రిలేషన్స్‌తో పరీక్షకు అర్హత పొందినట్లు యుపిఎస్‌సి ఒక ప్రకటనలో తెలియజేసింది. హర్షితా గోయల్ బరోడా ఎంఎస్ విశ్వవిద్యాలయ నుంచి బికామ్ డిగ్రీ పొందారు. ఆమె తన ఆప్షనల్ సబ్జెక్ట్‌గా పొలిటికల్ సైన్స్, ఇంటర్నేషనల్ రిలేషన్స్‌తో పరీక్షకు అర్హత సాధించారు. తమిళనాడులోని వెల్లూరు ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (విఐటి) నుంచి ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్‌లో బిటెక్ పట్టభద్రుడైన డోంగ్రే అర్చిత్ పరాగ్ తన ఆప్షనల్ సబ్జెక్ట్‌గా ఫిలాసఫీని ఎంపిక చేసుకున్నట్లు యుపిఎస్‌సి తన ప్రకటనలో తెలియజేసింది. అహ్మదాబాద్‌లోని గుజరాత్ టెక్నలాజికల్ యూనివర్శిటీ నుంచి కంప్యూటర్ ఇంజనీరింగ్‌లో బిటెక్ పట్టభద్రురాలైన షా మార్గి చిరాగ్ తన ఆప్షనల్ సబ్జెక్ట్‌గా సోషియాలజీతో నాలుగవ ర్యాంక్ పొందారు

# సంపాదకీయం

## రిచ్ రిచ్చర్... పూర్... పూరర్...

నిత్యావసరాల ధరలు నింగిని తాకుతుండడంతో సామాన్య ప్రజల జీవన పరిస్థితులు తారుమారవుతున్నాయి.దేశాన్ని పట్టిపీడిస్తున్న అతిపెద్ద సమస్య ఆర్థిక అసమానత. జనాభాలోని ఒక్క శాతం మంది వద్ద ఐదింట ఒకవంతు జాతి ఆదాయం పోగుపడి ఉంటోందని అనేక సర్వేలు వెల్లడిస్తున్నాయి. జనాభాలో సగం మంది దేశ ఆదాయంలో 13 శాతాన్ని మాత్రమే పొందుతున్నారు. ప్రధాని మోడీ ప్రభుత్వం గత పదేళ్లలో దీనిని నిర్మూలించడానికి ప్రగల్భాలు తప్ప చేసిందేమీ లేదు. ప్రపంచ దేశాలతో పోలిస్తే మన దేశ ఆర్థిక పరిస్థితి భేషుగా ఉందని మోడీ ప్రభుత్వం గొప్పలు చెప్పుకుంటున్నా క్షేత్రస్థాయిలో పరిశీలిస్తే పైన పటారం లోన లొటారం. ఆదాయం తక్కువ, ఖర్చులు ఎక్కువగా సామాన్య ప్రజలు సతమతమవుతున్నారు. పట్టణ ప్రాంతాల్లో ఉద్యోగాలు దొరుకుతున్నాయి. కానీ ఆదాయమే అనుకున్నంత స్థాయిలో ఉండడం లేదు. ఇక గ్రామీణ ప్రాంతాల్లో పరిస్థితి ఇంకా అధ్వాన్నం. పట్టణ ప్రజలు తమ ఆదాయాలు స్తబ్దుగా ఉన్నాయని, ఖర్చులు మాత్రం పెరిగిపోతున్నాయని ఆందోళన చెందుతున్నారు. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఈ ఏడాది మార్చి నెలలో 19 ప్రధాన నగరాల్లో నిర్వహించిన సర్వేలో కొన్ని వాస్తవాలు బయటపడ్డాయి. గత ఏడాది కంటే ఈ ఏడాది మార్చి నాటికి సరకుల ధరలు బాగా పెరిగాయని పట్టణ వాసుల్లో 90 శాతం మంది చెప్పారు.దీంతో సామాన్యుల జేబులకు చిల్లులుపడుతున్నాయి. దేశంలో వేతనాల అంతరం పెరుగుతోంది. అధికార రంగాలు జీతాల పెంపుదలతో రాణిస్తుండగా, సామాన్య కార్మికుడి జీతాలుమాత్రం ఎక్కడ వేసిన గొంగళి అన్నచందంగా ఉంటోంది. గత దశాబ్దకాలంలో సాధారణ జీతాలు పొందే కార్మికులు కానీ, స్వయం ఉపాధి పొందే వ్యక్తులు కానీ సగటు వాస్తవ ఆదాయాలు స్తబ్దుగా లేదా తగ్గుదలలో ఉండడం గమనార్హం. తక్కువ ఆదాయంతో జీవనం సాగిస్తున్న సాధారణ కార్మికులు తమ ఆదాయంలో కంటితుడుపు పెరుగుదలను మాత్రమే చూశారు.ఇది పాలకులకు, పాలింపబడేవారికి మధ్య పెరుగుతున్న అగాధాన్ని స్పష్టంగా గుర్తు చేస్తోంది. ఇది నాణ్యమైన ఉపాధి కోసం ఆరాటం, పోరాటం సాగించే పరిస్థితికి ఆందోళనకరమైన సంకేతం. ఈ పరిస్థితుల్లో పార్లమెంట్ సభ్యుల జీతాలు, భత్యాలు ఇప్పుడు 2018 ఏప్రిల్ తరువాత మొదటిసారిగా సవరణకు నోచుకోవడం చర్చనీయాంశం అవుతోంది. ఎంపిలకు ఇదివరకు రూ. 1 లక్ష ఇస్తుండగా, ఇప్పుడు నెలకు రూ. 1.24 లక్షలు ఇస్తారు. అలాగే వారి రోజువారీ భత్యం రూ. 2000 నుండి రూ. 2500కు పెరిగింది. మాజీ ఎంపిలకు పెన్షన్ రూ.25,000 నుంచి రూ.31,000 కు పెరిగింది. ఐదేళ్లు దాటి సేవ చేసినందుకు సంవత్సరానికి అదనంగా రూ. 2500 లభిస్తాయి. ఆదాయం పన్ను చట్టం ప్రకారం వ్యయ ద్రవ్యోల్బణ సూచిక ఆధారంగా ఈ పెంపు జరిగినట్టు పార్లమెంట్ వ్యవహారాల మంత్రిత్వశాఖ తన నోటిఫికేషన్‌లో వివరించింది. ఇక రెగ్యులర్ జీత కార్మికుల పరిస్థితిని పరిశీలిస్తే సగటు నెలవారీ వాస్తవ ఆదాయాలు ఏటా 1.2 శాతం వంతున తగ్గాయని ఇండియా ఎంప్లాయ్‌మెంట్ రిపోర్ట్ 2024 వెల్లడించింది.2012లో రూ. 12,100 వరకు ఉండగా, 2019 నాటికి రూ. 11,155 వరకు తగ్గింది. అలాగే 2022 నాటికి 0.7 శాతం వరకు తగ్గి, రూ. 10,925కు చేరుకుంది. ఇక స్వయం ఉపాధి పొందుతున్న వ్యక్తుల సగటు వాస్తవ ఆదాయాలు ఏటా 0.8 శాతం తగ్గాయి. 2019లో రూ. 7017 వరకు ఉండగా, 2022 లో రూ.6843 వరకు తగ్గడం గమనార్హం. క్యాజువల్ కార్మికుల సగటు నెలవారీ వాస్తవ ఆదాయాలు పరిశీలించగా, వార్షికంగా 2.4 శాతం పెరిగింది. 2012లో రూ. 3701 నుండి 2019లో రూ. 4364కి పెరిగింది. మళ్లీ వార్షికంగా 2.6 శాతం పెరిగి, 2022లో రూ. 4712కు చేరింది. కార్మికుల వాస్తవ ఆదాయాలు లేదా వేతనాల్లో నిరంతరం పెరుగుదల ఉంటే ఆర్థిక వ్యవస్థకు సానుకూల సంకేతంగా, మెరుగైన నాణ్యతగల ఉపాధి సృష్టికి సూచికగా పేర్కొనవచ్చు. కానీ దేశంలో సాధారణ కార్మికులకు వాస్తవ వేతనాల్లో స్వల్పపెరుగుదల మాత్రమే ఉంటోంది. సాధారణ జీతం పొందే కార్మికులు, స్వయం ఉపాధి పొందే వారి వాస్తవ ఆదాయాలు పెరగకపోగా, తగ్గుతున్నాయని నివేదిక వెల్లడించింది. 2000 2022 మధ్య ఉపాధి కల్పన నాణ్యత పేలవంగా ఉందని సూచిస్తున్నట్టు నివేదిక పేర్కొంది. రూ. 5000 వరకు నెలవారీ వేతనాలు కలిగిన రెగ్యులర్ కార్మికుల నిష్పత్తి పదేళ్ల కాలంలో 7.7% పాయింట్లు తగ్గిందని 2012 లో 34.6 శాతం ఉండగా, 2022 లో 26.9 శాతానికి తగ్గిందని నివేదిక వివరించింది.దీనివల్ల కుటుంబ ఖర్చులు భరించలేని విధంగా పెరిగాయని వెల్లడించారు. ఉద్యోగాల సంగతి ఎలా ఉన్నా అవసరాలు తీర్చుకోడానికి అనేక ఇబ్బందులు పడవలసివస్తోందని తమ పరిస్థితిని వివరించారు. దేశ ప్రజల్లో 20 కోట్ల మంది దారిద్ర్యరేఖ దిగువన కునారిల్లుతున్నారు. 23 కోట్ల మంది రోజుకి రూ. 375 కంటే తక్కువ ఆదాయంతో జీవితాలు భారంగా గడుపుతున్నారు. మరోవైపు కుబేరులు మరీ కుబేరులవుతున్నారు. ప్రపంచ కుబేరుడు ఎలాన్‌మస్క్ మరోసారి సంపన్నుల జాబితాలో తొలిస్థానంలో నిలిచారు. ఫోర్బ్ సంస్థ విడుదలచేసిన సంపన్నుల జాబితా 2025లో ముందు వరుసలో ఉన్నారు. 342 బిలియన్ డాలర్ల నికర విలువతో ఆయన అగ్రస్థానం దక్కించుకున్నారు. గత ఏడాదితో పోలిస్తే మస్క్ సంపద 147 బిలియన్ డాలర్లు పెరిగింది. ప్రపంచ కుబేరుడు మస్క్‌కు టెస్లా, స్పేస్ ఎక్స్, ఎక్స్ వంటి ప్రపంచ ప్రసిద్ధ కంపెనీలు ఉన్నాయి. ప్రస్తుతం యుఎస్ 902 మంది సంపన్నులతో బిలియనీర్ హబ్‌గా కొనసాగుతోంది.చైనాలో 516 మంది బిలియనీర్లు ఉండగా, భారత్‌లో 205 మంది ఉన్నారు. ప్రముఖ భారత వ్యాపారవేత్త ముకేశ్ అంబానీ 92.5 బిలియన్ డాలర్ల సంపదతో ఈ జాబితాలో 18వ స్థానంలో నిలిచారు. ఆసియాలో అత్యంత సంపన్న భారతీయుడిగా కొనసాగుతున్నారు. మరో భారత పారిశ్రామికవేత్త గౌతమ్ అదానీ 56.3 బిలియన్ డాలర్ల సంపదతో 28వ స్థానంలో ఉన్నారు. ఆసియాలో అత్యంత ధనవంతుడైన నాలుగో వ్యక్తి, దేశంలో అత్యంత ధనవంతుడైన రెండో వ్యక్తిగా నిలిచారు.

## పదవి విరమణ ప్రతి ఉద్యోగికి సహజం– టీడీపీ యువ నాయకులు రామకృష్ణ రెడ్డి





మంత్రాలయం , ఏప్రిల్ 22(శ్రీచక్ర) : పదవి విరమణ ప్రతి ఉద్యోగికి సహజమని మంత్రాలయం నియోజకవర్గం టిడిపి యువ నాయకులు ఎన్ రామకృష్ణారెడ్డి అన్నారు . మంగళవారం మండల పరిధిలోని మాధవరం గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఇంగ్లీష్ ఉపాధ్యాయునిగ పని చేస్తున్న సాతర్ల రామాంజనేయులు పదవి విరమణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి ఎంతో ఉన్నతమైనదని విద్యార్థులను దేశ పౌరులుగా తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయ వృత్తి ఎంతో కీలకమైంది అన్నారు. అనంతరం పదవి విరమణ ఉద్యోగికి ,వారి సతీమణికి శాలువా కప్పి పూలమాల వేసి, బహుమతి ఇచ్చి సత్కరించారు. అలాగే ఎంఈఓ-2 రాగన్న , ఖాజ మొహినుద్దీన్, నక్కల్ ప్రధానోపాధ్యాయులు భోజరాజు , ఉపాధ్యాయులు వేరు వేరుగా రామాంజనేయులు కు శాలువా కప్పి సత్కరించారు. ఈ కార్యక్రమంలో సుగురు హెచ్ఎం లచ్చప్ప, ఉపాధ్యాయులు రవీంద్ర రాఘవన్ , రాజశేఖర్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# భీమవరంలో ఆగని పందాలు, పేకాటలు

ఏలూరు, ఏప్రిల్ 22, లాస్‌వెగాస్ తెలుసుకదా.. ఇప్పుడీ లాస్‌వెగాస్ మినీ వర్షన్ భీమవరానికి వచ్చేసిందట. ఎక్కడి లాస్‌వెగాస్.. ఎక్కడి భీమవరం అనే కదా మీ డౌట్. ఈ విషయాలన్ని భీమవరంలో ఏం జరుగుతుందో తెలుసుకోవాలి. సంక్రాంతి అయిపోయిన నెలలు గడుస్తున్నా.. అక్కడ పండగ జోష్ ఇంకా ఎందుకు కంటిన్యూ అవుతుందో తెలుసుకోవాలి.సంక్రాంతి వచ్చిందంటే.. పందాలు, పేకాట సీజన్ వచ్చినట్టే. గోదావరి జిల్లాలు.. అందులోనా ముఖ్యంగా భీమవరం ప్రాంతానికైతే కోటీశ్వరులు క్యూ కడుతారు. పండుగ నాలుగు రోజులు భీమవరంలో కోడిపందాలు చూసి కోడిపందాల మాటున ఇక్కడ జరిగే జూదంలో రాత్రి పగలు తేడా లేకుండా తమ అదృష్టాన్ని పరీక్షించుకుంటూ ఉంటారు. పోలీసులు సైతం పండుగ నాలుగు రోజులు అటువైపు కన్నెత్తి చూడకుండా.. కనీసం ఆ ఊసే లేనట్లు వ్యవహరిస్తుంటారు. ఇదంతా పండగ నాటి ముచ్చట.. ఈ పండుగ నాలుగు రోజులు ఏం సరిపోతాయి అనుకున్నారేమో భీమవరంలో కొంతమంది సిండికేట్‌గా మారి 365 రోజులు జూదానికి కేరాఫ్ అడ్రస్‌గా భీమవరాన్ని మార్చేస్తున్నారు. ఇప్పుడిదే విషయంపై భీమవరం వాసులు మండిపడుతున్నారు.అమెరికాలోని నెవాడ స్టేట్‌లో అత్యధిక జన సాంద్రత కలిగిన నగరంతో పాటుగా.. జూదాలకు, పేకాటలకు, విందు, వినోదాలకు, విలాసాలకు లాస్‌వేగస్ కేరాఫ్. ఇంచుమించుగా భీమవరం కూడా లాస్‌వేగస్‌ను తలపించేలా డెవలప్ అవుతోంది. గత 10 నెలలుగా జోరుగా సాగుతోంది ఇక్కడ పేకాట. పట్టపగలు కొన్ని క్లబ్బుల్లో విచ్చలవిడిగా జరుగుతున్న పోలీసులు అటు వైపు చూడటం లేదంటూ మండిపడుతున్నారు భీమవరం ప్రజలు.గత పది నెలలుగా భీమవరంలో కొన్ని ప్రధాన పేకాట క్లబ్‌లు పూర్తిస్థాయిలో హౌస్ ఫుల్ కలెక్షన్లతో నడుస్తున్నాయట. భీమవరంలో చాలా పెద్ద క్లబ్బుగా పేరు తెచ్చుకున్న దాంట్లో అయితే ఏకంగా రాష్ట్రంలోనే ఎక్కడా లేని విధంగా ఆటకు 5 లక్షల వరకూ జూదం జరుగుతుందని భీమవరంలో ఇప్పుడు గుసగుసలు వినిపిస్తున్నాయి. ఈ ఒక క్లబ్ ద్వారా నెలకు కనీసం కోటిన్నర పైగానే ఆదాయం వస్తుందని టాక్. మిగిలిన చిన్న చితకా క్లబ్‌ల ద్వారా నెలకు వందట కోట్లలో ఆదాయం వస్తుందట.రాజా కాయ్ అంటూ గుట్టుగా సాగుతున్న ఈ వ్యవహారం ఇంత వరకు ఎందుకు బయటకు రాలేదు? కోట్ల కొద్ది డబ్బు చేతులు మారుతుందన్న ప్రచారం సాగుతున్నా ఎవరికి ఎందుకు పట్టడం లేదు?భీమవరంలో గుట్టు చప్పుడు కాకుండా జరుగుతున్న ఈ వ్యవహారం గురించి పెద్దగా బయటికి రావడం లేదని టాక్. గత పది నెలలుగా భీమవరంలో ఉన్న క్లబ్‌లలో ఉన్న రికార్డులను పరిశీలిస్తే అసలు వాస్తవాలు వెలుగు చూస్తాయంటున్నారు స్థానికులు. నాణ్యమైన విద్య అందించేందుకు ఎంతో పేరు తెచ్చుకున్న ఇంజనీరింగ్ కాలేజీలు, పెద్ద పెద్ద మెడికల్ కాలేజ్‌లు ఉన్న భీమవరం ఇప్పుడు పేకాటలో రాష్ట్రంలోనే ముందు ఉండేలా చేయడంపై భీమవరం వాసులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.పేకాటతో సాధారణ మధ్య తరగతి ప్రజలు జేబులు గుల్ల చేసుకొని నిర్వాహకుల జేబుల్లోకి కోట్లాది రూపాయలు చేరుతున్నాయి. సంక్రాంతి పండుగ నాలుగు రోజులపాటు తెలుగు రాష్ట్రాల్లో భీమవరం పేరు మారుమోగుతుందంటే అదొక సరదా కార్యక్రమంగా తీసుకున్నా.. ఇప్పుడు పేకాటలో అంతకుమించి పేరు తెచ్చుకోవడానికి కారకులు ఎవరు అంటూ భీమవరం వాసులు ప్రశ్నిస్తున్నారు?మరి ఇంత జరుగుతుంటే.. ఖాకీలు ఏం చేస్తున్నారు? అంటే ఏం చేయడం లేదనే చెప్పాలి. క్లబ్‌లలో జూదాన్ని అరికట్టేందుకు చర్యలు తీసుకోవాల్సిన పోలీసులు.. కనీసం అటువైపు కన్నెత్తి కూడా చూడటం లేదట. పోలీసులకు భయపడుతూ ఎక్కడో మారుమూల ప్రాంతాల్లో వెయ్యి, రెండు వేలకు పేకాటడే సామాన్య పందెం రాయులను పోలీసులు వేటాడి వెంటాడి పట్టుకుంటుంటున్నారు. పోలీసులకు కనపడకుండా చెరువు గట్ల మీద.. తుమ్మ చెట్ల కింద, లారీల్లో పేకాట ఆడుతుంటే డ్రోన్‌లు ఎగరేసి మరీ వీడియో సాక్షాలతో సహా పట్టుకునే పోలీసులకు? నగరం నడిబొడ్డునలో కోట్లాది రూపాయలుతోపేకాట ఆడుతున్నా ఎందుకు పట్టించుకోవడం లేదనే విమర్శలు వస్తున్నాయి.అటు నేతలకు.. ఇటు కనిపించని నాలుగో సింహానికి అందాల్సిన వాటాలు క్రమం తప్పకుండా అందుతున్నాయని అందుకే క్లబ్బుల్లో పెద్ద ఎత్తున పేకాట జరుగుతున్నా పట్టించుకోవడంలేదని విమర్శలు వస్తున్నాయి. భీమవరంలో ప్రస్తుతం పేకాట నడుస్తున్న క్లబ్‌ల ద్వారా నిర్వాహకులు నెలకు కోట్లాది రూపాయల ఆదాయం సంపాదిస్తున్నట్టు తెలుస్తోంది.మొత్తానికైతే భీమవరంలో జూదం మూడు ముక్కలు.. ఆరు పేకలు అన్నట్టుగా సాగిపోతుంది. దీంతో తెలుగు రాష్ట్రాల జూదగాళ్లకు భీమవరం కేరాఫ్ అవుతుందన్న టాక్ నడుస్తోంది. మరి ఇప్పటికైనా పోలీసులు గుట్టుచప్పుడు కాకుండా సాగిపోతున్న ఈ వ్యవహారంపై దృష్టి సారిస్తారా? లేదా? అనేది చూడాలి.

# పిఠాపురంలో వెలివివాదం

కాకినాడ, ఏప్రిల్ 22,దళితులపై దారుణాలు ఉత్తరాదిలో ఇంకా అక్కడక్కడ కనపడుతుంటాయి. కానీ తెలుగు రాష్ట్రాల్లో ఇలాంటి సంఘటనలు అరుదు. అయితే ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ప్రాతినిధ్యం వహిస్తున్న పిఠాపురం నియోజకవర్గంలో ఇలాంటి ఘటన జరగడం సంచలనంగా మారింది. అయితే నిజానిజాలు నిగ్గు తేల్చేందుకు అధికారులు రంగంలోకి దిగారు. దళితులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పిఠాపురంలోని మల్లం అనే గ్రామానికి వెళ్లారు.కాకినాడ జిల్లా పిఠాపురం నియోజకర్గంలోని మల్లం గ్రామంలో దళిత సామాజిక వర్గానికి చెందినవారిపై ఉన్నత వర్గాలు వివక్ష చూపిస్తున్నాయనే ఆరోపణలు వెల్లువెత్తాయి. ఉన్నతవర్గాలు చెందినవారు దళితులను సాంఘిక బహిష్కరణకు గురి చేశారు. వారికి టిఫిన్, టీ ఏమీ ఇవ్వకుండా వ్యాపారుల్ని కట్టడి చేశారు. ఆ సామాజిక వర్గానికి చెందిన వారికి కనీసం నిత్యావసరాలు కూడా ఇవ్వడంలేదు. ఒకరకంగా వారిని వెలివేసినట్టు చేశారు. దీంతో వారంతా స్థానిక ఆర్డీవోకు ఫిర్యాదు చేశారు. మల్లం గ్రామానికి అధికారులంతా విచారణ కోసం వెళ్లారు. సీఐ సమక్షంలో ఆర్డీవో విచారణ చేపట్టారు. వివక్షకు గురైన వారిని కలిశారు. వారు చెప్పిన అంశాలన్నీ విన్నారు. ఆధారాలు సేకరించారు. ఉన్నతవర్గాలు తమను సామాజిక బహిష్కరణకు గురి చేశాయని, వారిపై చర్యలు తీసుకోవాలని బాధితులు ఫిర్యాదు చేశారుఅసలు ఈ గొడవ ఎందుకు మొదలైందనే విషయాన్ని బాధితులు కొంతమంది సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. మల్లం గ్రామంలో ఇటీవల దళిత వర్గానికి చెందిన సురేష్ అనే యువకుడు ఉన్నత వర్గాలకు చెందిన వారి ఇంటికి విద్యుత్ రిపేర్ వర్క్ కోసం వెళ్లాడు. అక్కడ అతను రిపేర్ చేస్తూ కరెంట్ షాక్ తో చనిపోయాడు. చనిపోయిన సురేష్ కుటుంబానికి న్యాయం చేయాలని, నష్టపరిహారం అందించాలని వారి బంధువులు, స్థానికులు డిమాండ్ చేశారు. దీంతో ఉన్నత వర్గాల వారు తమపై కక్షగట్టారని కొంతమంది ఆరోపిస్తున్నారు. దళితులను గ్రామ బహిష్కరణకు గురి చేశారని అంటున్నారు. తమకు వస్తువులు విక్రయించకూడదంటూ ఊరి పెద్ద ఆదేశించారని, వ్యాపారులెవరూ తమకు ఏమీ అమ్మడం లేదని ఆరోపించారు. దీనికి సంబంధించి కొన్ని వీడియోలను బాధితులు సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు.పల్లం గ్రామం పిఠాపురం నియోజకవర్గంలో ఉండటంతో ఈ ఘటన మరింత సంచలనంగా మారింది. సాక్షాత్తూ డిప్యూటీసీఎం పవన్ కల్యాణ్ నియోజకవర్గంలో దళితుల సాంఘిక బహిష్కరణ అంటూ వైసీపీ అనుకూల మీడియాలో వార్తలు వస్తున్నాయి. జరిగిన సంఘటనను హైలైట్ చేయడంతోపాటు, అది పవన్ కల్యాణ్ నియోజకవర్గం అనే విషయాన్ని ప్రస్తావిస్తూ వైసీపీ మీడియా కథనాలిస్తోంది. దీంతో ఈ వ్యవహారం సోషల్ మీడియాలో కూడా సంచలనంగా మారింది. అయితే జనసేన తరపున ఎక్కడా అధికారికంగా ఈ వ్యవహారంపై నాయకులెవరూ స్పందించలేదు.పవన్ కల్యాణ్ నియోజకవర్గం అంటూ వార్తలు రావడంతో వెంటనే అధికారులు కూడా అప్రమత్తం అయ్యారు. పల్లం గ్రామంలో పర్యటించారు. బాధితులకు భరోసా ఇచ్చారు. వెలి వేశారంటున్న వారి నుంచి వివరాలు సేకరించారు. సమగ్ర నివేదికను ఉన్నతాధికారులకు సమర్పించబోతున్నారు. ఈ ఘటనపై డిప్యూటీసీఎం కార్యాలయం కూడా వివరణ కోరినట్టు తెలుస్తోంది.

## పీల్డుఅసిస్టెంట్ బండారి ఈరన్న దారుణ హత్యతో.. మట్టి ఖర్చులు కూడా ఇవ్వడం చేతకాని సొంతపార్టీ -కర్నూలు జిల్లా కురువ సంఘం.



మంత్రాలయం, ఏప్రిల్ 22, (శ్రీచక్ర) :కర్నూలు జిల్లా ఆలూరు నియోజకవర్గంలోని అరికేర గ్రామం పీల్డుఅసిస్టెంట్ బండారి ఈరన్న దారుణ హత్య కేసులో జరిగిన రోజు నుంచి నేటి వరకు కూడా కర్నూలు జిల్లా కురువ సంఘం అసోసియేట్ అధ్యక్షులు గుడిసె శివన్న, సహాయ కార్యదర్శి కోత్తపల్లి దేవేంద్ర,జిల్లా అధ్యక్షులు పత్తికొండ శ్రీనివాసులు, ప్రదానకార్యదర్శి రంగస్వామి దగ్గర ఉండి నడిపిస్తున్నా, కర్నూలు జిల్లా కురువ సంఘం నాయకులు ఏమి చేయలేదని వైయస్సార్ కాంగ్రెసు పార్టీ జిల్లా మహిళా అధ్యక్షురాలు శశికళా కృష్ణమోహన్ మాట్లాడటం చాలా విడ్డూరంగా ఉందన్నారు. సొంత పార్టీ కార్యకర్త కుటుంబానికి మట్టి ఖర్చులకు కూడా ఆర్థికంగా అదుకోలేని వైయస్సార్ కాంగ్రెసు పార్టీ నాయకులు కూడా విమర్శలు చేయడం తగదని, కర్నూలు జిల్లా కురువ సంఘం జిల్లా అధ్యక్షుడు పత్తికొండ శ్రీనివాసులు, అసోసియేట్ అధ్యక్షులు గుడిసె శివన్న, ప్రధాన కార్యదర్శి రంగస్వామి, సహయ కార్యదర్శి కోత్తపల్లి దేవేంద్ర తీవ్రంగా ఖండించారు. రాష్ట్రంలో మీ పార్టీ గేలిచిన పదకొండు నియోజకవర్గాల్లో ఆలూరు ఒకటి అలాంటి చోట కనీసం చనిపోయిన వారి కుటుంబాలకు మట్టి ఖర్చుల నిమిత్తం కూడా డబ్బులు ఇవ్వని మీరా మాట్లాడేది. అందరూ వచ్చి విరాళాలను ఇచ్చిన తర్వాత వచ్చి అది కూడా కర్నూలు జిల్లా కురువ సంఘం నాయకులు మీ జిల్లా అధ్యక్షులు యస్.వి. మోహనరెడ్డిని కలిసి ఫీల్డ్ అసిస్టెంట్ బండారి ఈరన్న కుటుంబాన్ని ఆదుకోవాలని కోరిన తరువాత మీరు ముందుకు వచ్చారు. మీరు కురువ సంఘం నాయకులను విమర్శ చేయడం దయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉందని వారు ఎద్దేవా చేశారు. బళ్లారి జిల్లాలో స్థిరపడి ఉన్న మిమ్మల్ని కర్నూలు జిల్లాకుస్వర్గీయ డా. పుల్లన్న పరిచయం చేసిన కర్నూలు జిల్లా కురువ సంఘాన్ని విమర్శలు చేయడం తల్లి పాలు తాగి రొమ్ము గుద్దినట్లు ఉందని వారు విమర్శించారు.

## డబుల్ ఇంజన్ సర్కార్ తో ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి.....

### కేంద్ర మంత్రి శ్రీ పాద యశోద్ నాయక్

విజయవాడ ..విద్యుత్ పునరుత్పాదక ఇంధన కేంద్ర మంత్రి శ్రీపాద్ యశోద్ నాయక్ ,మహా రాష్ట్ర విద్యుత్ శాఖ మేఘనా దీపక్ సాకోర్ లు బిజెపి రాష్ట్ర కార్యాలయానికి వచ్చారు.ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర నేతలు ఘన స్వాగతం పలికారు.రాష్ట్ర కార్యాలయ కార్యదర్శి పవన్ జీ బిజెపి నేతలను ఇరువురు మంత్రులకు పరిచయం చేశారు.ఈసందర్భంగా కేంద్రమంత్రి శ్రీపాద్ యశోద్ నాయక్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ లో డబుల్ ఇంజన్ సర్కార్ ఆధ్వర్యంలో అభివృద్ధి వేగవంతం అవుతుందన్నారు.ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ కు నిధులు వరదలా ప్రవహిస్తాయి అన్నారు.ఆంధ్రప్రదేశ్ వ్యూవ్ లో ప్రాముఖ్యత తెలుసుకున్నారు.చంద్రబాబు నాయుడు నియోజకవర్గం అడిగితెలుసుకున్నారు.విజయవాడ కనకదుర్గ అమ్మవారి విశిష్టత అడిగి తెలుసుకున్నారు.అదేవిధంగామంత్రాలయం గురించి అడిగారు.ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల లో పార్టీ వేగవంతంగా పటిష్టం అవుతుందన్నారు.వారధి ఇంఛార్జి కిలారు దిలీప్, బిజెపి ప్రోటోకాల్ ఇంఛార్జి పీయూష్, బిజెపి సోషల్ మీడియా రాష్ట్ర సభ్యులు సంజయ్‌డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి,పోతిరెడ్డి వెంకట్ ,మహిళా మోర్చా నేతలు బొమ్మ దేవర రత్నకుమారి, విజయశాంతి తదితరులు పాల్గొన్నారు.

## మెగా డీఎస్సీ పేరుతో జగన్ యువతకు మోసం చేశారు

### బద్వేలు నియోజకవర్గ కూటమి నాయకుడు సూర్యనారాయణ రెడ్డి

బద్వేలు ,వైసీపీ హయాంలో మెగా డీఎస్సీ పేరిట నిరుద్యోగ యువతను మాజీ సీఎం జగన్ మోసం చేశారని బద్వేలు నియోజకవర్గ. కూటమి నాయకుడు ప్రముఖ రైల్వే కాంట్రాక్టర్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి అన్నారు ప్రభుత్వం అధికారంలోకి రాగానే సీఎం చంద్రబాబు డీఎస్సీ నోటిఫికేషన్ పై తొలి సంతకం చేసి నిరుద్యోగులకు న్యాయం చేశారన్నారు. ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం 6 వేలు డీఎస్సీ ఇస్తానని నమ్మించి మోసం చేసిందన్నారు. కూటమి ప్రభుత్వం రాగానే ఇచ్చిన మాట ప్రకారం 16 వేల డీఎస్సీ పోస్టులను విడుదల చేశామన్నారు. . కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 11 నెలలలోనే ఇచ్చిన హామీలను దశలవారీగా అమలు చేసి పాలన కొనసాగిస్తున్నామని తెలిపారు. పాస్టర్లకు ఐదు వేలు, అర్చిలకు 10 వేలు జీతం పెంచడం జరిగిందని తెలిపారు.

# కర్నూలు పట్టణంలోని బంగారుపేటలో నాటుసారా స్థావరాలపై పోలీసు & ఎక్సైజ్ కలిసి విస్తృతంగా దాడులు

## భారీగా పట్టుబడిన 65 లీటర్ల నాటుసారా 1350 లీటర్ల నాటు సారా బెల్లం ఊట ధ్వంసం నాటు సారా కారకులైనా ఒక వ్యక్తిని అదుపులోకి తీసుకున్న ఎక్సైజ్ పోలీసులు





కర్నూలు, ఏప్రిల్ 22 (శ్రీచక్ర): కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆదేశాల మేరకు మంగళవారం తెల్లవారుజామున కర్నూలు నగరంలోని బంగారుపేటలో నాటుసారా స్థావరాల పై కర్నూలు రెండవ పట్టణ పోలీసులు, ఎక్సైజ్ పోలీసులు సమన్వయంతో దాడులు నిర్వహించారు. ఈ దాడులలో ఎక్సైజ్ అసిస్టెంట్ కమిషనర్ హనుమంతరావు, ఎక్సైజ్ సూపరింటెండ్ సుధీర్ బాబు , అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండ్ లు రాజశేఖర్ గౌడ్, రామకృష్ణరెడ్డి, కర్నూలు పట్టణ సిఐలు నాగరాజారావు , మన్సురుద్దీన్, నాగశేఖర్ ఎక్సైజ్ సిఐలు చంద్రహాస్, జయరాంనాయుడు, క్రిష్ణ, 5 బృందాలుగా ఏర్పడి దాడులు చేశారు. 65 లీటర్ల నాటుసారా ను స్వాధీనం చేసుకున్నారు. 1350 లీటర్ల నాటు సారా బెల్లం ఊట ధ్వంసం చేశారు. నాటు సారా కారకులైనా ఒక వ్యక్తిని ఎక్సైజ్ పోలీసులు అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నవోదయం కార్యక్రమంలో భాగంగా నాటు సారా నిర్మూలన ఆవశ్యకత గురించి మరియు నాటు సారా వలన వచ్చు అనర్థాల గురించి తెలియజేస్తూ ప్రజల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపే నాటుసారా జోలికి వెళ్ళి నాటుసారా కాసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని కర్నూలు పోలీసులు హెచ్చరిస్తున్నారు. నాటుసారా తయారి, విక్రయాలు ఇక నుండి మానుకోవాలని పోలీసులు హెచ్చరిస్తున్నారు.

## పన్ను వసూళ్లకు ప్రత్యేక యాక్షన్ ప్లాన్

### నగరపాలక అదనపు కమిషనర్ ఆర్జీవి కృష్ణ వెల్లడి



కర్నూలు, ఏప్రిల్ 22 (శ్రీచక్ర): ఆస్తి పన్ను, తాగునీటి కొళాయి చార్జీల వసూళ్లకు ప్రత్యేక యాక్షన్ ప్లాన్ అమలు చేస్తున్నట్లు నగరపాలక అదనపు కమిషనర్ ఆర్జీవి కృష్ణ తెలిపారు. మంగళవారం నగరపాలక కార్యాలయంలో అశోక ఉమెన్స్ కాలేజ్ యాజమాన్యం రూ.12.64 లక్షలు, ఏపి స్టేట్ వేర్ హౌస్ కార్యాలయ అధికారులు రూ.6.71 లక్షల ఆస్తి పన్నులను అదనపు కమిషనర్‌కి అందజేశారు.ఈ సందర్భంగా అదనపు కమిషనర్ మాట్లాడుతూ.. మొండి బకాయిలతో పాటు ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం ఆస్తి పన్ను ముందస్తు చెల్లింపులపై వర్తింపజేస్తున్న 5% రాయితీ, బకాయి వడ్డీలపై 50% మాఫీలను పన్నుదారులు సద్వినియోగం చేసుకునే విధంగా అధికార యంత్రాంగంతో ప్రత్యేక యాక్షన్ ప్లాన్ అమలు చేస్తున్నామన్నారు. అపార్ట్మెంట్‌ల వారీగా, మొండి బకాయిదారుల వారీగా ప్రత్యేక అధికారులను నియమించి, పన్ను వసూళ్లకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి సంబంధించి రూ.13.77 కోట్లు ఆస్తి పన్ను వసూలు అయిందని, గత ఏడాదితో పోల్చుకుంటే 19% మెరుగ్గా పన్నులు వసూలు అయిన్నట్లు వెల్లడించారు. పన్నుదారులు సైతం రాయితీలను వినియోగించుకొని, ఏప్రిల్ 30 లోపు పన్నులను చెల్లించి నగరాభివృద్ధికి సహకరించాలని అదనపు కమిషనర్ పేర్కొన్నారు.కార్యక్రమంలో ఆర్ఓ జునైద్, ఆర్ఐ మన్సూర్, స్పెషల్ ఆఫీసర్ ఖలీల్ నూర్ అహ్మద్, పాల్గొన్నారు.

## జిల్లాలో టూరిజం ప్రాంతాల అభివృద్ధికి పెట్టుబడు దారులకు ఆహ్వానం:జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా

కర్నూలు, ఏప్రిల్ 21 (శ్రీచక్ర): జిల్లాలో టూరిజం ప్రాంతాలను పబ్లిక్ ప్రైవేట్ పార్ట్నర్ షిప్ విధానంలో అభివృద్ధి చేసేందుకు పెట్టుబడుదారులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా నేడొక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో ఆదోని రామజల చెరువు, గాజులదిన్నె దామోదరం సంజీవయ్య సాగర్ ప్రాజెక్ట్,తుగ్గలి మండలం, ఎర్రగుడి గ్రామం వద్ద అశోకుని శిలాశాసనాలు, ఆదోని మండలంలోని బనవాసి గ్రామం, పెద్దతుంబళం జైన్ దేవాలయం, కల్లూరు మండలం లక్ష్మీపురం వద్ద ఉన్న శ్రీ లక్ష్మీ జగన్నాథగట్టు, ఓర్వకల్లు రాక్ గార్డెన్, గార్గేయపురం చెరువు ప్రాంతాలను పర్యాటక పరంగా రెస్టారెంట్లు, రిసార్ట్స్, పార్క్ లు తదితర నిర్మాణాలను అభివృద్ధి చేసేందుకు అవకాశం ఉందని కలెక్టర్ పేర్కొన్నారు. ఆసక్తి ఉన్న పెట్టుబడిదారులు జిల్లాలోని టూరిజం ప్రాంతాలను పబ్లిక్ ప్రైవేట్ పార్ట్నర్ షిప్ విధానంలో అభివృద్ధి చేసేందుకు ముందుకు రావాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు..పూర్తి వివరాలకు 6309942034 మొబైల్ నెంబర్ ను సంప్రదించగలరని కలెక్టర్ వివరించారు

# వేసవిలో ముమ్మరంగా ఉపాధి పనులు కల్పించాలి

## జూన్ లోపు ఫార్మ్ పాండ్స్ నిర్మాణాలు పూర్తి కావాలి ఇళ్ళ నిర్మాణాలను వేగవంతంగా పూర్తి చేయాలి జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా



కర్నూలు, ఏప్రిల్ 22 (శ్రీచక్ర): వేసవిలో ముమ్మరంగా ఉపాధి పనులు కల్పించాలని, ఏప్రిల్, మే, జూన్ మాసాల్లోనే 90 శాతం లక్ష్యాలను సాధించే విధంగా పనులు కల్పించాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా ఎంపీడీవోలను ఆదేశించారు. మంగళవారం ఉపాధి హామీ , హౌసింగ్, గ్రామ,వార్డు సచివాలయాల సర్వీసెస్ అంశాల పై జిల్లా అధికారులు, మండల స్పెషల్ అధికారులు, ఎంపీడీవోలు తదితరులతో జిల్లా కలెక్టర్ టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఏప్రిల్, మే, జూన్ మాసాల్లో వ్యవసాయ పనులు ఉండవు కాబట్టి ఉపాధి హామీ కింద ఈ సమయంలో ఎక్కువగా పనులు కల్పిస్తే కూలీలకు ప్రయోజనం ఉంటుందన్నారు..కాబట్టి ఈ నెలల్లో ముమ్మరంగా పనులు కల్పించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. కోడుమూరు, ఓర్వకల్లు, దేవనకొండ, చిప్పగిరి మండలాలు రోజు వారీ లక్ష్యంలో భాగంగా మంగళవారం కేవలం 60 శాతం మందికి మాత్రమే పనులు కల్పించారని కలెక్టర్ ఎంపిడిఓ లను ప్రశ్నించారు.. ఏప్రిల్ నెలలో ఇప్పటివరకు పని దినాలు కల్పించడం లో భాగంగా మద్దికెర మండలం 21 శాతం లక్ష్యం సాధిస్తే, నందవరం, గోనెగండ్ల, హాలహర్వి,ఆస్పరి మండలాలు 7 శాతం లోపు లక్ష్యాలు మాత్రమే సాధించడం ఏంటి అని ఆయా మండలాల ఎంపీడీవోలను ప్రశ్నించారు. వెనుకబడిన మండలాల ఎంపిడిఓ లు, ఏపీఓ లతో మాట్లాడి పనులలో పురోగతి తీసుకొని రావాలని, వచ్చే వారానికి కూడా ఇదేవిధంగా పురోగతి ఉన్నట్లయితే షోకాజ్ నోటీసులు జారీ చేయాలని కలెక్టర్ డ్వామా పిడిని ఆదేశించారు. జిల్లాలో 8 వేల 500 ఫార్మ్ ఫాండ్ లను జూన్ లోపు పూర్తి చేయడం లక్ష్యం కాగా, ఇంకా చాలా మండలాల్లో శాంక్షన్ లు ఎందుకు పెండింగ్ ఉన్నాయని కలెక్టర్ ఎంపిడిఓ లను ప్రశ్నించారు.. గూడూరు - 50, ఆలూరు - 100, కృష్ణగిరి - 90, కర్నూలు - 150, పెద్ద కడుబూరు - 100 ఫార్మ్ పాండ్లకు శాంక్షన్ లు పెండింగ్ లో ఉన్నాయని, వారం రోజుల్లోపు శాంక్షన్లు తీసుకోవాలని కలెక్టర్ డ్వామా పిడి, ఎంపిడిఓ లను ఆదేశించారు...అన్ని ఫార్మ్ ఫాండ్ ల పనులు మొదలు పెట్టి, జూన్ నాటికి పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. మద్దికెర మండలంలో 500 ఫార్మ్ ఫాండ్ ల ఏర్పాటుకు లక్ష్యాన్ని నిర్దేశిస్తే, 498 శాంక్షన్ తీసుకున్నారని, 212 పురోగతిలో ఉన్నాయని , 140 పూర్తి చేశారని కలెక్టర్ ఎంపిడిఓ ను అభినందించారు.. అదే విధంగా ఆలూరు మండలంలో కూడా బాగా చేశారన్నారు.. మద్దికెర, ఆలూరు మండలాల ఎంపిడిఓ లు చేస్తున్నప్పుడు మిగతా మండలాలు ఎంపీడీవోలు ఎందుకు చేయలేకపోతున్నారని కలెక్టర్ ప్రశ్నించారు.. ఓర్వకల్లు, కౌతాళం, తుగ్గలి, కోసిగి మండలాల్లో పురోగతి చాలా తక్కువగా ఉందని, వేగవంతంగా పనులు జరిగేలా చూడాలని కలెక్టర్ ఆదేశించారు. పశువుల నీటి తొట్టె నిర్మాణాలకు సంబంధించి అన్ని మండలాల్లో ఎక్కువ శాతం గ్రౌండ్ అయ్యాయని, త్వరితగతిన వీటిని పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. అదే విధంగా హార్టికల్చర్ ప్లాంటేషన్ కి సంబంధించి ఈ ఆర్థిక సంవత్సరంలో నిర్దేశించిన లక్ష్యాలను సాధించే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. హౌసింగ్ కి సంబంధించి ఏప్రిల్ 19, 2025 నుండి జూన్ 1 వ తేది వరకు 11 వేలకు పైగా ఇళ్ల నిర్మాణాలు లక్ష్యం కాగా, అందులో 5 వేల 700 ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేశామని పెండింగ్ లో ఉన్న 5900 ఇళ్ల నిర్మాణాలు కూడా జూన్ 1వ తేది నాటికి పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు..ఇందులో ఆదోని డివిజన్ లోనే ఎక్కువ శాతం పెండింగ్ లో ఉన్నాయని, వాటిని పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదోని సబ్ కలెక్టర్ ను ఆదేశించారు.. ఈ అంశం పై వారానికి 2 సార్లు సమీక్ష నిర్వహించుకోవాలని కలెక్టర్ ఆదోని సబ్ కలెక్టర్ కి సూచించారు.. పెద్దకడబూరు, ఓర్వకల్లు, కర్నూలు, సి.బెలగల్, హోలగుంద, కోసిగి, మంత్రాలయం, కోడుమూరు, ఎమ్మిగనూరు, ఆలూరు, గోనెగండ్ల, పత్తికొండ ఎంపీడీఓ లతో మాట్లాడుతూ జూన్ 12 వ తేది ముఖ్యమంత్రి కార్యక్రమం ఉండే అవకాశం ఉందని, అంతలోపు వీటిని పూర్తిచేసే విధంగా ప్రణాళికలు రూపొందించుకోవాలని కలెక్టర్ ఎంపీడీఓ లను ఆదేశించారు. జివిస్డబ్ల్యుఎస్ సర్వీసెస్ కు సంబంధించి ఈకేవైసి లో కర్నూలు, ఆదోని మున్సిపాలిటీలు, గూడూరు నగర పంచాయతీ, కౌతాళం, కోసిగి, గోనెగండ్ల హాలహర్వి, పత్తికొండ మండలాల్లో చాలా పెండింగ్ ఉందని, వాటిని 3 రోజులలో పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. సచివాలయ సిబ్బంది తో సమీక్ష చేసి పురోగతి తీసుకొని రావాలన్నారు.. బర్త్ సర్టిఫికెట్ ల జారీలో పెండింగ్ లేకుండా త్వరితగతిన క్లియర్ చేయాలన్నారు..డివిజన్ ల వారిగా ఆధార్ ఎన్రోల్మెంట్ పై సమీక్ష చేసి పురోగతి తీసుకొని వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదోని సబ్ కలెక్టర్, కర్నూలు ఆర్డీఓ, పత్తికొండ ఆర్డీఓ లను ఆదేశించారు... ఐసిడిఎస్ అధికారులతో కో ఆర్డినేట్ చేసుకొని డ్రైవ్ మోడ్ లో పురోగతి తీసుకొని రావాలని కలెక్టర్ ఆదేశించారు. టెలి కాన్ఫరెన్స్ లో ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, కర్నూలు ఆర్డీవో సందీప్ కుమార్, పత్తికొండ ఆర్డీఓ భరత్, జిల్లా పరిషత్ సీఈఓ నాసర రెడ్డి, డ్వామా పిడి వెంకటరమణయ్య, తదితరులు పాల్గొన్నారు..

## విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యుడిగా జూటూరు రవి నియామకం



కర్నూలు, ఏప్రిల్ 22 (శ్రీచక్ర): జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులుగా కర్నూలుకు చెందిన జూటూరు రవి నియమితుల య్యారు. తెలుగుదేశం పార్టీ అనుబంధ విభాగమైన తెలుగుయువత రాష్ట్ర అధికార ప్రతినిధిగా ఉంటూ సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న ఆయనకు ఈ కమిటీలో సభ్యునిగా చోటు దక్కింది. ఈ మేరకు విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కొత్త కమిటీని ప్రకటిస్తూ జిల్లా కలెక్టర్ మరియు కమిటీ ఛైర్మన్ పి.రంజిత్ బాషా ఉత్తర్వులు జారీ చేశారు. కొత్త కమిటీ రెండేళ్ల పాటు ఉంటుంది. కమిటీలో స్థానం దక్కించుకున్న జూటూరు రవి మాట్లాడుతూ తనపై పెట్టిన నమ్మకాన్ని వొమ్ము చేయకుండా పనిచేస్తానని పేర్కొన్నారు. తనను అన్నివిధాలుగా ప్రోత్సహించిన రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి భరత్‌కు.. ఆయన కృతజ్ఞతలు తెలిపారు. సామాజిక సేవా కార్యక్రమాలు కొనసాగిస్తూనే ఉంటానని చెప్పారు.

## అన్న క్యాంటీన్ల వద్ద అపరిశుభ్రంగా ఉండరాదు

### నగరపాలక కమిషనర్ యస్.రవీంద్ర బాబు

కర్నూలు, ఏప్రిల్ 22 (శ్రీచక్ర): నగరంలోని అన్న క్యాంటీన్ల వద్ద అపరిశుభ్ర వాతావరణం ఉండరాదని నగరపాలక కమిషనర్ యస్.రవీంద్ర బాబు సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం ఆయన పాత బస్టాండ్‌లోని అన్న క్యాంటీన్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ అన్న క్యాంటీన్‌లలో తప్పనిసరిగా నాణ్యత ప్రమాణాలు పాటించాలని, పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. మెనూ ప్రకారం ప్రకారం భోజనం అందించాలని, అన్న క్యాంటీన్‌లను పర్యవేక్షించేందుకు ప్రత్యేక నోడల్ అధికారిని నియమించామని పేర్కొన్నారు. అంతకన్నా ముందు ఆయన ఛత్రీబాగ్, పాతబస్తీ, ఎన్ఆర్ పేట, తదితర ప్రాంతాల్లో పారిశుధ్య పనులను పరిశీలించారు.



# శ్రీమద్రామాయణం భారతీయ సంస్కృతిలో ముఖ్యమైన భాగం

## డాక్టర్ మల్లు వేంకటరెడ్డి, తితిదే నందికొట్కూరులో ప్రారంభమైన తితిదే ధార్మిక కార్యక్రమాలు





నందికొట్కూరు, ఏప్రిల్ 22 (శ్రీచక్ర): శ్రీమద్రామాయణం కేవలం ఒక ఇతిహాస గ్రంథం మాత్రమే కాదు, ఒక సామాజిక, రాజకీయ మరియు సాంస్కృతిక గ్రంథం కూడా అని, ఇది భారతీయ సంస్కృతిలో ఒక ముఖ్యమైన భాగం ప్రపంచంలోని అన్ని వర్గాల ప్రజలను ప్రభావితం చేసినది, చేస్తూనే ఉంటుందని తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి అన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ ఆధ్వర్యంలో నందికొట్కూరు పట్టణం, కోటవీధిలోని శ్రీ వీరభద్రస్వామి దేవస్థానం నందు ప్రారంభమైన ధార్మిక కార్యక్రమాల ప్రారంభోత్సవ సందర్భంగా వారు ప్రారంభోపన్యాసం చేశారు. తదనంతరం వి. నాగేశ్వర రెడ్డి చేసిన ధార్మిక ప్రవచనం భక్తులను అలరించినది. ఈ కార్యక్రమంలో ధర్మ ప్రచార మండలి సభ్యులు అంబటి శివశంకర్ రెడ్డి, అర్చకులు గురు బసయ్య, మంజునాథ, ఆలయ కమిటీ అధ్యక్షులు సాపూరు శంకరప్ప, మహిళా మండలి అధ్యక్షులు, పార్వతమ్మ , మహిళా మండలి వ్యవస్థాపక అధ్యక్షులు కాళ్లూరు లక్ష్మి, ఉపాధ్యక్షులు వరలక్ష్మి, సోమిశెట్టి లత, శెట్టి గిరిజ, శెట్టి రేణుక, రాధా, మల్లేశ్వరమ్మ, అనూష, సౌజన్య, జగదీశ్వరి, సతీదేవి, రజిని, సుగుణ, సాపూరి సుధాకర్, గంగప్ప, కాళ్ళూరి శివప్రసాద్, శెట్టి పెద్ద వీరన్న, సాంబశివప్ప, శెట్టి విజయశంకర్, శెట్టి సుధాకర్, శెట్టి రవీంద్ర ప్రసాద్, సపూరి రవికుమార్, భాగవత సమాజం సభ్యులు జయరాం రెడ్డి, పెద్ద నాగలక్ష్మయ్య, ఎల్. రామ లక్ష్మయ్యతో పాటు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## శ్రీ మఠం హుండీ ఆదాయం రూ. 3.93 కోట్లు



మంత్రాలయం, ఏప్రిల్ 22(శ్రీచక్ర) : ప్రసిద్ధ పుణ్యక్షేత్రం మంత్రాలయం శ్రీ రాఘవేంద్రస్వామి మఠం హుండీ ఆదాయం లెక్కింపు ప్రక్రియ మంగళవారం ప్రారంభించారు. ఏప్రిల్ నెల ఆదాయం రూ. 3,93,72,935 లు సమకూరినట్లు మఠం ఏఏఓ మాధవ శెట్టి, మేనేజర్లు వెంకటేష్ జోషి, సురేష్ కోనాపూర్ తెలిపారు. అయితే హుండీ ఆదాయం ప్రక్రియ ఇంకా పూర్తి కాలేదని పూర్తి వివరాలను త్వరితగతిన వెల్లడిస్తామని వారు పేర్కొన్నారు.

## రహదారి నిర్మాణ పనుల పరిశీలన



కర్నూలు, ఏప్రిల్ 22(శ్రీచక్ర): నగరంలో 13వ వార్డు బంగారు పేటలో జరుగుతున్న సిసి రహదారి నిర్మాణ పనులను నగరపాలక యస్ఈ రాజశేఖర్ సోమవారం పరిశీలించారు. ఆనంద్ థియేటర్ వెనుక భాగంలో కే.సి. కెనాల్ పక్కన, ప్రధాన రహదారి నుండి కేవిఆర్ కళాశాల సమీపం వరకు రూ.40 లక్షల వ్యయంతో ఈ రహదారి నిర్మాణం చేపట్టారు. ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ఎంఈ సత్యనారాయణ, డిఈఈ క్రిష్ణలత, ట్రైనీ ఏఈ మహేష్, తదితరులు పాల్గొన్నారు.

## పలుమార్లు విన్నవించుకున్న పట్టించుకోని విద్యుత్ అధికారులు

### ఏదైనా ప్రమాదం జరిగితే గాని పట్టించుకోరా కాలనీవాసుల మొరా

కౌతాళము, పలుమార్లు విన్నవించుకున్న విద్యుత్ అధికారులు పట్టించుకోవడంలేదని కంప్లైంట్ పై అధికారులకు ఫిర్యాదు చేసిన మేము కంప్లైంట్ తీసుకుంటున్నామని ఐడి నెంబర్ ఇచ్చారు. ఎట 2501130119 ఏఐ అధికారులకు పలుమార్లు చెప్పిన ప్రయోజనం లేకపోయిందని కాలనీవాసులు వాపోతున్నారు.వివరాలకు వెళితే కుంటానహల్ గ్రామం లో ఉర్దూ స్కూల్ బావి దగ్గర ఎర్త్ వైర్ గాలివానలకు పలుమార్లు విద్యుత్ వైర్లు తెగిపోతున్నాయని శాశ్వత పరిహారం చూపమని ఎన్నోసార్లు పలుమార్లు విన్నవించిన అధికారులు మాత్రం వచ్చి అదే వైరిని తగిలించి ప్యాచ్ అంటించి వెళ్తున్నారే గాని కొత్త వైర్లు వేయడానికి సంకోచించడం లేదని. కనీసం ఎర్త్ వైర్ కు నీళ్ళు కూడా పోయడం లేదని ఏ క్షణాన ఏమవుతుందని భయంతో బిక్కుబిక్కుమంటున్నామని కాలనివాసులు వాపోతున్నారు.ఇప్పటికైనా అధికారులు స్పందించి శాశ్వత పరిష్కారం చూపుతారని .సదకాలి. జాకిర్. మొహమ్మద్ బజీఎ. ఇసుఫ్. శర్మస్ వాలి. షేక్షవాలి అబ్దుల్లా కోరుచున్నారు.

## ప్రతిఒక్కరూ పోషకాహారంపై అవగాహన కలిగి ఉండాలి :అంగన్వాడి సూపర్వైజర్ ఐ.కృష్ణమ్మ




కోట ఏప్రిల్ 22 (శ్రీ చక్ర): కోట మండలం జరుగుమల్లి పంచాయతీలోని అంగన్వాడీ కేంద్రంలో మంగళవారం చివరి రోజు కార్యక్రమంలో భాగంగా కోట,వాకాడు, చిట్టమూరు ఐసీ డి ఎస్ సి డి పీ ఓ మునికుమారి సూచనలు మేరకు పోషణ పక్వాడ కార్యక్రమంను ఐసీడిఎస్ సూపర్వైజర్ ఐ.కృష్ణమ్మ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది.మొదటి 1000 రోజులు సంరక్షణ ఎస్ యు డబ్ల్యూ,ఎస్ ఏ ఎమ్, ఎమ్ ఏ ఎమ్ పిల్లలు యొక్క పోషణ గూర్చి అదేవిధంగా అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందించే పోషకాహారం గూర్చి తల్లులు కు అంగన్వాడీ సూపర్వైజర్ ఐ.కృష్ణమ్మ అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు వై.విజయలక్ష్మి,కే. మీరమ్మ,కే.స్వాతి పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు

## జాతీయ స్థాయి ఐ ఎన్ టి ఎస్ లో ప్రతిభ చాటిన శ్రీ చైతన్య విద్యార్థులు



కోట ఏప్రిల్ 22( శ్రీ చక్ర ) : కోట మండలంలోని శ్రీచైతన్య స్కూల్ విద్యార్థులు జాతీయ స్థాయిలో నిర్వహించే ఐ.యన్.టి.యస్.ఓ. ఎగ్జామ్స్ లో పాల్గొని గొప్ప ప్రతిభ కనబరచడమే కాకుండా గొప్ప గుర్తింపు సాధించారని ప్రిన్సిపాల్ చిరంజీవి తెలిపారు.ఈ సందర్భంగా మంగళవారం తన ఉపాధ్యాయ బృందంతో కలిసి విద్యార్థులకు ట్యాబ్ లు, జ్యామిత్రి బాక్స్ లు,గోల్డ్ మెడల్స్,ప్రశంసా పత్రాలు అందజేశారు.అనంతరం నేటి పోటీ ప్రపంచంలో విద్యార్థులు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో జ్ఞానాన్ని పెంపొందించే శ్రీ చైతన్య విద్యా విధానాన్ని,విద్యార్థులను తల్లిదండ్రులు,ప్రముఖులు కొనియాడారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డీన్ శివయ్య, సి- బ్యాచ్ ఇంచార్జ్ వేణుగోపాల్,ఉపాధ్యాయ బృందం పాల్గొని విద్యార్థులను అభినందించారు.

## మండుటెండలో బస్సులు కోసం ప్రయాణికుల నిరీక్షణ



కోట ఏప్రిల్ 22 (శ్రీ చక్ర): కోట మండలం కోట క్రాస్ రోడ్డు వద్ద పలువురు ప్రయాణికులు బస్సులు కోసం మండుటెండలో ఎదురుచూస్తున్నారు.ఈ సందర్భంగా మంగళవారం ఉదయం 12 గంటల సమయంలో కోట క్రాస్ రోడ్డు నుండి నాయుడుపేట, గూడూరు,నెల్లూరు,తదితర చోట్లకు ప్రయాణం చేయడానికి బస్సులు కోసం మండుటెండలో చెమటలు కార్చుకుంటూ,తీవ్రమైన ఎండకు తట్టుకోలేక తల కు చున్నీలు కప్పుకుని పలువురు మహిళలు ఎదురుచూస్తున్నారు .ప్రతిరోజూ ప్రయాణికులు ఇలా ఇబ్బందులు ఎదుర్కోవాల్సిందే..గతంలో కోట క్రాస్‌రోడ్డువద్ద బస్ షెల్టర్ ఉండేది.. అయితే ఇంతకుమునుపు రోడ్డు విస్తరణలో భాగంగా తొలిగించడం జరిగింది. అయితే అప్పటి నుండి ఇప్పటివరకు సంబంధిత అధికారులు,స్థానిక నాయకులు గానీ పట్టించుకునే పరిస్థితి లేకుండా పోయింది..అందులో కోట మండలంలోని అన్నీ గ్రామాలకు వెళ్లాలన్న ప్రధానమైన కూడలి ప్రాంతం కోట క్రాస్ రోడ్డు అని చెప్పవచ్చు.వాకాడు,చిట్టమూరు మండలాల నుండి ఎంతోమంది ప్రయాణికులుకోట క్రాస్‌రోడ్డు మీదుగా వస్తూపోతుంటారు. అంతేకాకుండా పలువురు ఉద్యోగస్థులు కూడా నానా రకాలుగా ఇబ్బందులు పడుతున్నారు.

## వృత్తి ధర్మాన్ని పాటించడంలో చిత్తశుద్ధి ఉండాలి

### డీఎస్పీ జయసూర్య ను సత్కరించిన స్వచ్ఛంద సంస్థ సభ్యులు

భీమవరం ఏప్రిల్ 22 శ్రీ చక్ర రాష్ట్రస్థాయిలో ఏబీసీడి అవార్డు సాధించిన డిఎస్పీ ఆర్ జయసూర్యను శ్రీవిజ్ఞానవేదిక అధ్వర్యంలో స్వచ్ఛంద సంస్థ సభ్యులు సత్కరించారు. వృత్తి ధర్మాన్ని పాటించడంలో చిత్తశుద్ధి ఉంటే గుర్తింపు అదే వస్తుందని డీఎస్పీ అన్నారు. జిల్లా ఎస్పీ నుంచి కానిస్టేబుల్స్ వరకు ఐదు రోజులపాటు కష్టపడి కేసును చేధించామని, కేసు చెందిన పోలీసు శాఖ వారికి అవార్డులు రావడం ఆనందదాయకమని అన్నారు. ఇటీవలే సూటు కేస్ లో డెడ్ బాడీ కేసును చేధించిన జిల్లా పోలీస్ శాఖ రాష్ట్రస్థాయిలో ఎబిసిడి అవార్డును అందించిందని ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు పులఖండం కోటేశ్వరరావు, కన్వీనర్ చెరుకువాడ రంగసాయి, అరేటి ప్రకాష్ తెలిపారు. దీనిలో భాగంగా డీఎస్పీ కార్యాలయంలో డీఎస్పీ జయసూర్య ను అభినందించి సత్కరించామని అన్నారు. చైతన్య భారతి నాటక పరిషత్ సభ్యులు భటిప్రోలు శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



## మత్స్యపురిపాలెం కోడ్ నెంబర్ 135, 136 అంగన్వాడి సెంటర్స్ లో పోషణ్ పక్వాడా కార్యక్రమం

వీరవాసరం ఏప్రిల్ 22( శ్రీ చక్ర )పోషణ పక్వాడ వారోత్సవాలు ముగింపు కార్యక్రమం సందర్భంగా మంగళవారం భీమవరం ప్రాజెక్టు, వీరవాసరం మండలం, మత్య పురిపాలెం గ్రామపంచాయతీ, నందు కోడ్ నెంబర్ 135, 136 అంగన్వాడి సెంటర్స్ లో పోషణ పక్వాడకార్యక్రమం ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ఐసిడిఎస్ పిడి సుజాత రాణి , సిడిపిఓ టి.కె.వి .లక్ష్మీకాంతం ,సూపర్వైజర్ డి. గీత మేడం ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించడం జరిగినది. ఈ సమావేశమునకు మత్యపురిపాలెం సర్పంచ్ కురెళ్ళ . వెంకట పద్మావతి ఎంపీటీసీ సిహెచ్. ప్రకాశం హాజరైనారు. ఈ సందర్భంగా ఐసిడిసిపిడి సుజాత రాణి మాట్లాడుతూ లబ్ధిదారులకు 1000రోజుల ప్రాముఖ్యతను గర్భిణీ స్త్రీలు బాలింతలు 7టూ 5 ఇయర్స్ పిల్లలు ఏ పోషక పదార్థాలు ఎంత మోతాదులో తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషక విలువలు గల ఆహార పదార్థాలు గూర్చి మరియు పోషణ లోపం గల పిల్లల పై ప్రత్యేక శ్రద్ధ పెట్టి నార్మల్ కి వచ్చేలా కృషి చేయమని తల్లులకు వివరించారు. అలాగే పోషణ ట్రేకర్ లో లబ్ధిదారులు నమోదు ఏవిధంగా చేయాలో తెలియజేశారు . ఊబకాయంగల పిల్లలు లోప పోషణతో ఉన్నారు అని తెలియజేశారు .సిడిపిఓ టి.కేవీ. లక్ష్మీకాంతం ,






గర్భిణీ స్త్రీలు, బాలింతలు తీసుకోవాల్సిన ఆహారం పప్పు ధాన్యాలు, ఆకుకూరలు గుడ్లు, పాలు మంచి మాంసకృతులు గల ఆహారం తల్లిపాల ప్రాధాన్యత ఆరు నెలల లోపు పిల్లలకు కేవలం తల్లిపాలు మాత్రమే ఇవ్వాలని 6 నెలలు నిండాక తల్లిపాలు కొనసాగిస్తూ అదనపు ఆహారం 7 టూ 9 మంత్స్ 100 గ్రాములు గిన్నెతో రెండు గిన్నెల ఆహారం తినిపించాలని 9బినీ1 ఇయర్ మూడు గిన్నెల ఆహారం 1బినీ18మంత్స్ లోపు ఐదు గిన్నెల ఆహారం తినాలని గిన్నె మోతాదులో 100 గ్రాములు ఉడికించిన ఆహారం పిల్లలకు పెట్టాలని తెలియజేశారు. సూపర్వైజర్ పోషకాహారం కుటుంబం అంతా కలిసి తినాలని తెలియజేశారు. ఈ సమావేశమునకు అంగన్వాడీ టీచర్స్ వై. వెంకటలక్ష్మి సిహెచ్ రాణి, ఆశ వర్కర్లు పి. జ్యోతి, ఐ. ధన రత్నకుమారి, అంగన్వాడీ హెల్పర్స్ ఆర్.మానస, బి .స్వరూప గర్భవతులు, బాలింతలు, పిల్లల తల్లులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# పేదలపై విధ్వంసం అరాచకం తగదు

పేదల ఇల్లు తొలగింపును చంద్రబాబు పుట్టినరోజు కానుకగా ఇచ్చారు, స్వీకరిస్తారా, తిరస్కరిస్తారా.దమ్ముంటే భూస్వాముల చేతుల్లో ఉన్న ప్రభుత్వ భూములను స్వాధీనపరచుకోండి
అభివృద్ధి కోసం మాట్లాడే రఘురామకృష్ణం రాజుది అవినీతి జీవిత చరిత్ర, అలాంటి వ్యక్తి డిప్యూటీ స్పీకర్ పదవికి అనర్హుడు
తొలగించిన పేదలందరికీ పక్కా ఇల్లు కట్టివ్వకపోతే మరో పోరాటానికి సిద్ధం
సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావు హెచ్చరిక
ఇల్లు తొలగించిన ప్రాంతాన్ని పర్యటించి, బాధితులను పరామర్శించిన వి.శ్రీనివాసరావు







భీమవరం ఏప్రిల్ 22( శ్రీ చక్ర ) రాష్ట్రంలోనే ఉండి నియోజకవర్గంలో రాక్షస పాలన సాగుతోందని, భూస్వాములకు కట్టపెట్టేందుకు పేదల ఇళ్ళను తొలగిస్తున్నారని, రఘురామకృష్ణం రాజుని ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నియంత్రించే సమర్థులు కాదా అని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి. శ్రీనివాసరావు ఆగ్రహం వ్యక్తం చేశారు.పశ్చిమగోదావరి జిల్లా ఉండి నియోజకవర్గంలో పాలకోడేరు అల్లూరి సీతారామరాజు నగర్ లో నివసిస్తున్న పేదల ఇల్లు తొలగించడాన్ని ఖండిస్తూ మంగళవారం ఆ ప్రాంతాన్ని పర్యటించి బాధితులను పరామర్శించారు. పడగొట్టిన ప్రతి ఇంటిని, బాధితులయిన నిర్వాసితుల ఆవేదనను అడిగి తెలుసుకున్నారు. పడగొట్టిన పేదల ఇల్లు పక్కనే ఆనుకొని ఉన్న భూస్వాములు ఆక్రమించుకున్న ప్రభుత్వ భూమిని, ప్రభుత్వ సర్వే రాళ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా వి.శ్రీనివాసరావు మాట్లాడుతూ పేదలు, ఒంటరి మహిళలు, వృద్ధులు, బాలింతలపై కూటమి ప్రభుత్వం విద్వంసం, అరాచకాన్ని సృష్టించింది. చంద్రబాబు పుట్టిన రోజున జరిగిన ఈ ఘటనను ముఖ్యమంత్రి బహుమతిగా స్వీకరిస్తారా, తిరస్కరిస్తారా అని ప్రశ్నించారు. ఎమ్మెల్యే రఘురామ కృష్ణం రాజు చేసిన పాపంలో కలెక్టర్ నుంచి ఎమ్మార్వో వరకు అధికారులందరూ భాగస్తులే అన్నారు. ఇళ్ల పక్కన వెళ్ళే పంట బోదేలో నీరు స్వచ్ఛంగా ఉంటే కాలుష్యం అన్నారా వారికి సిగ్గుండాలన్నారు. ప్రభుత్వ భూముల్లో పేదలు ఇల్లు వేసుకుంటే తొలగించే అధికారం ఎవరికీ లేదన్నారు. మహిళలపై మగ పోలీసులు కొడతారా సిగ్గుందా అన్నారు. పాలకోడేరు పోలీసులపై మానవ హక్కుల సంఘాలుకు నివేదిస్తామని హెచ్చరించారు. ప్రజల పక్షాన ఉండాల్సిన అధికారులు ఎమ్మెల్యేకు దూడు బసవన్నలా మారారన్నారు. ఇక్కడ ఉన్న కొబ్బరి చెట్లు కూడా భూస్వాములే అనుభవిస్తున్నారు, ఎమ్మెల్యేకి లంచం ఇస్తే మీరు అనుభవించేస్తారా అని అన్నారు. డబ్బులిచ్చి ఓట్లేయించుకున్నాను అని ఎమ్మెల్యే చెప్పడం సిగ్గుచేటన్నారు. డిప్యూటీ స్పీకర్ పదవికి రఘురామకృష్ణం రాజు అనర్హుడన్నారు. కోర్టులో ఉన్న ఇళ్ళను ఎలా తొలగిస్తారని ప్రశ్నించారు. ఇది భూస్వామ్య వ్యవస్థ లోని రాజుల కాలం కాదన్నారు. రఘురామ కృష్ణం రాజు జీవిత చరిత్రేమిటి బ్యాంకులకు డబ్బులు ఎగ్గొట్టిన రఘురామ కృష్ణంరాజు ఇప్పుడు నీతులు చెపుతున్నాడా అని అన్నారు. దమ్ముంటే మీ అవినీతి వివరాలు, వందల, వేల కోట్లు రూపాయలు బ్యాంకులకు ఎగ్గొట్టాడు, డిఫాల్ట్ అయ్యాడు, నోటీసులు వచ్చాయి, సీబీఐ కేసులు ఉన్నాయి. 2019 నుంచి వరసగా ఎన్ని కేసులున్నాయో వాటన్నింటికి సమాధానం చెప్పగలడా అని ప్రశ్నించారు . ఎన్నికల అఫిడవిట్లోనే ఉందన్నారు. హిందూ భారత విద్యుత్ సంస్థలో నష్టమొచ్చింది అనే పేరుతో 600 కోట్ల రూపాయలు ఎగ్గొట్టాడని మండిపడ్డారు. ప్రభుత్వానికి దమ్ముంటే రఘురామ కృష్ణంరాజు అవినీతిని, ఎగ్గొట్టిన బకాయిలను బయటపెట్టాలన్నారు. ఉండి నియోజకవర్గంలో ఇంత విధ్వంసం జరుగుతుంటే ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కి కనబడటం లేదా అని అన్నారు. ఎన్నికల్లో డబ్బులు పంచానని బహిరంగంగా చెప్పుకోవడం సిగ్గుచేటన్నారు. ఇంకా పేదల ఇళ్ళను కూల్చాలని చూస్తే ఇక చూస్తూ ఉండమని ఐక్యంగా పోరాడదాం అని మీకు ఎర్రజెండా అండగా నిలుస్తుందన్నారు.

ఆర్.ఆర్.ఆర్ అంటే రాక్షస రారాజు: సిపిఎం జిల్లా కార్యదర్శి జే.ఎన్.వి. గోపాలన్. ఉండి నియోజకవర్గంలో ఈ ఆరు నెలల కాలంలో రాక్షస రారాజు పాలన సాగిందని వందలాది పేదల ఇళ్ళులు తొలగించారని మండిపడ్డారు. ఇకపై ఎమ్మెల్యే ఆటలు సాగనివ్వం అని పేదలకు అండగా ఎర్రజెండా పోరాడుతుందన్నారు. ట్రిపుల్ ఆర్ అంటే రాక్షస రారాజు అని అర్థమన్నారు. చంద్రబాబు చెప్పిన 4పి ఉండి నియోజకవర్గంలో రివర్స్ లో ఉంది: సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు బి.బలరాం. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పి.ఫోర్ ఉండి నియోజకవర్గంలో రివర్స్లో అమలవుతుందన్నారు. సంపన్నుల సహకారంతో పేదలను అభివృద్ధి చేయాలని ముఖ్యమంత్రి చెబుతుంటుంటే, ఇక్కడ మాత్రం పేదలను కొట్టి సంపన్నులకు ఆస్తులను కట్టబెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అసెంబ్లీ కల్చరల్ ప్రోగ్రాంలో వేసిన దుర్యోధన పాత్రని నియోజకవర్గంలో ఎమ్మెల్యే అమలు చేస్తున్నాడని ఎద్దేవా చేశారు.భూస్వాముల చేతుల్లో ఉన్న భూములకు పంచకుంటే భూ పోరాటానికి సిద్ధం: సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు దడాల సుబ్బారావు: ఉండి నియోజకవర్గంలో భూస్వాముల చేతుల్లో ఉన్న భూములను వెంటనే పేదలకు పంపిణీ చేయాలని లేని పక్షంలో భూ పోరాటానికి సిద్ధపడతామని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు దడాల సుబ్బారావు హెచ్చరించారు. పేదల గుడిసెలు మాత్రమే అధికారులకు, ఎమ్మెల్యే కు కనిపించాయా, భూస్వాముల చేతుల్లో ఉన్న వందలాది ఎకరాలు మీకు కనబడవా అని ప్రశ్నించారు. భూస్వామ్య భావజాలంతో రఘురామకృష్ణం రాజు అహంకార పాలన చేస్తున్నాడని, తగిన భారీ మూల్యం రాష్ట్ర ప్రభుత్వం అనుభవిస్తుందని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర సీనియర్ నేత మంతెన సీతారాం, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బి.వాసుదేవరావు, కమిటీ సభ్యులు జక్కంశెట్టి సత్యనారాయణ, దూసి కళ్యాణి, మామిడి శెట్టి రామాంజనేయులు, కె.క్రాంతి బాబు, ధనికొండ శ్రీనివాస్, కె.తవిటి నాయుడు, జిల్లా సీనియర్ నాయకులు జుత్తిగ నరసింహా మూర్తి, మండల కార్యదర్శి శేషపు అశ్రియ్య, మరి తదితరులు పాల్గొన్నారు.

## అధైర్య పడొద్దు- అండగా ఉంటాం : పోలవరం నిర్వాసితులకు కాంగ్రెస్ భరోసా

చింతూరు,ఏప్రిల్ 22(శ్రీచక్ర):రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు షర్మిల రెడ్డి ఆదేశాల మేరకు పోలవరం ప్రాజెక్టు నిర్వాసితుల సమస్యల పట్ల ఏర్పాటు చేసిన కమిటి విలీన మండలాలైన చింతూరు,విఆర్ పురం,కూనవరం లలో పర్యటించి నిర్వాసితుల సమస్యలు విని వారి వద్ద నుంచి వినతులు స్వీకరించడం జరిగింది.చింతూరులోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మంగళవారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా పోలవరం నిర్వాసితుల రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ కమిటీ అధ్యక్షులు మార్టిన్ లూథర్ మాట్లాడుతూ పోలవరం ప్రాజెక్టు నిర్మాణంలో నిర్వాసితుల త్యాగాలు మరువలేనివి అన్నారు.నిర్వాసితులు ఉన్న ఊర్లను ఉన్నపలంగా విడిచిపెట్టి ఈరోజు పునరావాస కాలనీలోకి వెళ్లేందుకు సిద్ధమవడం నిజంగా అభినందనీయం అన్నారు.స్వర్గీయ రాజశేఖర్ రెడ్డి కలల ప్రాజెక్ట అయినటువంటి పోలవరంకు సంబంధించి రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడే ముంపు మండలాలను గుర్తించి మండలాన్ని యూనిట్ గా తీసుకొని ప్రతి ఒక్కరికి పరిహారం అందేలా ఉదారంగా వ్యవహరించినటువంటి వ్యక్తి అని అన్నారు.రాజశేఖర్ రెడ్డి మరణాంతరం రాష్ట్రాన్ని విధి లేని పరిస్థితుల్లో విభజించాల్సి వచ్చినప్పుడు కూడా పోలవరం ప్రాజెక్టు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి జీవనాడి కాబట్టి పోలవరం ప్రాజెక్టుకు జాతీయ హోదా ఇస్తూ అందుకు అయ్యేటటువంటి మొత్తం వ్యయాన్ని కేంద్ర ప్రభుత్వం భరించే విధంగా విభజన చట్టంలో పెట్టినటువంటి పార్టీ కాంగ్రెస్ పార్టీ అన్నారు.నిర్వాసితుల పట్ల గత రెండు ప్రభుత్వాలు కర్కశంగ వ్యవహరించాయని దుయ్యబట్టారు.2017 వ సంవత్సరంలో చేపట్టినటువంటి సర్వే ప్రకారం ఇప్పుడు పరిహారం చెల్లిస్తుండడం,అప్పటికి ఇప్పటికీ 18 సంవత్సరాలు నిండిన వారి సంఖ్య పెరిగి కుటుంబాల సంఖ్య పెరిగినప్పటికీ వాటిని పరిగణలోకి తీసుకోకుండా నిర్వాసితులను గాలికి వదిలేయడం చాలా దారుణం అని విమర్శించారు.ప్రాజెక్టు నిర్వాసితుల ముంపు మండలాల్లో రీసర్వే చేసి నేటికీ 18 సంవత్సరాల నిండిన అర్హులైన అందరికీ పరిహారం అందించాలని కోరారు.గత పది సంవత్సరాల నుండి ముంపు మండలాలుగా పరిగణిస్తూ,సర్వేలు చేసి ఈ రోజున కొత్తగా ప్రాజెక్ట్ నీటి నిల్వ సామర్థ్యం తో ముడి పెట్టి మీ గ్రామాలు 41.5 మీటర్ల పరిధి లోకి రావు అని గాలికి వదిలేయడం విడ్డూరంగా ఉందని అన్నారు.కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం మొన్న ప్రవేశపెట్టినటువంటి బడ్జెట్లో పోలవరం ప్రాజెక్టు యొక్క నీటినిల్వ సామర్థ్యం 41.15 మీటర్ల వరకే పరిమితం చేస్తూ బడ్జెట్ బిల్లులో పొందుపరిచిన కూడా కూటమి ప్రభుత్వ నేతలు స్పందించకపోవడం నిజంగా రాష్ట్ర రైతాంగానికి ఉరితాడు వేయడమే అన్నార.పోలవరం ప్రాజెక్టు నీటి నిల్వ సామర్థ్యం యొక్క ఎత్తును తగ్గించడం వలన దాదాపు 80 టీఎంసీల నీటిని కోల్పోవడంతో పాటు బహుళార్థక పోలవరం ప్రాజెక్టు కాస్త బ్యారేజ్ గా మారే ప్రమాదముంది అని తెలిపారు.పోలవరం ప్రాజెక్టు నీటి నిల్వ ఎత్తు 45.7 మీటర్ల వరకు వరకు ఉంచితే పవర్ ప్రాజెక్టు పని చేయడంతో సహా పోలవరం కుడి కాలువ గుండా గ్రావిటీ ద్వారా నదుల అనుసంధానానికి మార్గం సుగమవుతుంది.గోదావరి, కృష్ణా డెల్టా తో పాటు రాయలసీమకు సంబంధించినటువంటి పెన్నా ప్రాంతం కూడా సస్యశ్యామలమయ్యే ఈ ప్రాజెక్టును ఉద్దేశపూర్వకంగానే నీటి నిల్వ సామర్థ్యాన్ని తగ్గించేందుకు కుట్రలు చేస్తున్నారు అని ఆరోపించారు.ఈరోజు మళ్లీ నదుల అనుసంధానం పేరిట లిఫ్ట్ ఇరిగేషన్లు ఏర్పాటు చేసేందుకు దాని కొరకు ఒక కార్పొరేషన్ ఏర్పాటు చేసి మళ్లీ రాష్ట్ర రైతాంగం నెత్తిన 86 వేల కోట్ల రూపాయలు అప్పులు తెచ్చేందుకు ఈ కూటమి ప్రభుత్వం సిద్ధపడటం చాలా బాధాకరమని అన్నారు.కాంగ్రెస్ పార్టీ ఆంధ్ర రాష్ట్ర రైతాంగం పక్షాన, పోలవరం నిర్వాసితుల పక్షాన పోరాటం చేస్తామని అన్నారు.పోలవరం ప్రాజెక్ట్ ఆనాడు బచావత్ ట్రిబ్యునల్ తీర్పు ప్రకారం కేంద్ర జల శక్తి శాఖలోని సెంట్రల్ వాటర్ కమిషన్ అనుమతించిన డిపిఆర్ ప్రకారం పూర్తి ఎత్తు సామర్థ్యంతో అనగా 45.7 మీటర్లు ఎత్తు వరకు నీటిని నిల్వ ఉంచి రాష్ట్ర ప్రయోజనాలను కాపాడాలి అని డిమాండ్ చేశారు.నిర్వాసితులకు ఏర్పర్చిన పునరావాస కాలనీలలో పర్యటించినప్పుడు, పూర్తిచేసిన ఇండ్లమో నాణ్యత లోపం వల్ల అవి దెబ్బతిన్నాయి,చాలా కాలనీలు బేస్మెంట్ వరకే ఆగి ఉన్నాయి, కాలనీలలో ఎక్కడా కనీస మౌలిక వసతులు లేకపోవడం,పాఠశాలలు, మంచినీరు, స్మశానాలు లేకపోవడం వలన నిర్వాసితులు అక్కడికి వెళ్లేందుకు సిద్ధంగా లేకపోయినప్పటికీ బలవంతంగా తరలించడానికి కాంగ్రెస్ పార్టీ ఖండిస్తుంది అని అన్నారు.నిర్వాసితుల కాలనీలో మౌలిక సదుపాయాల పై వెంటనే అధికారులు దృష్టి పెట్టాలి అదేవిధంగా నిర్వాసితులు వారి గ్రామాన్ని వదులుకొని కొన్ని కిలోమీటర్లు దూరంలో ఉండే కాలనీలకు వచ్చినప్పుడు అక్కడ వారికి ఉపాధి ఏర్పరిచేటటువంటి విధంగా చర్యలు తీసుకోవాలి అని కోరారు.





శ్రీచక్ర
SREECHAKRA TELUGU DAILY
బుధవారం 23 ఏప్రిల్ 2025

## సమస్త ప్రాణికోటికి ఆధారం భూమాత .. ఆర్టీసి డిపో మేనేజర్ సత్యనారాయణ మూర్తి



భీమవరం ఏప్రిల్ 22 శ్రీ చక్ర  సమస్త ప్రాణికోటి ఆధారం భూమాత అని, చెట్లను పెంచి కాలుష్యాన్ని నివారించి భూమాతను కాపాడుకోవాలని ఆర్టీసీ డిపో మేనేజర్ పి సత్యనారాయణ మూర్తి అన్నారు. శ్రీవిజ్ఞానవేదిక సెయింట్ మేరిస్ హాస్పటల్లో ప్రపంచ ధరిత్ర దినోత్సవాన్ని నిర్వహించి ఆసుపత్రి ప్రాంగణంలో మొక్కలను నాటి ప్రతిజ్ఞ నిర్వహించారు. డిపో మేనేజర్ సత్యనారాయణ మూర్తి మాట్లాడుతూ మొక్కలను పెంచకపోతే భావితరాల్లో ప్రాణకోటికి ముప్పువాటిల్లుతుందని అన్నారు. ఆసుపత్రి సూపరింటెండెంట్ సిస్టర్ రెజ్జి, మున్సిపల్ అసిస్టెంట్ కమిషనర్ సిహెచ్ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ప్లాస్టిక్ కాలుష్య భూతాన్ని తరిమికొడదామని, భూమాతను రక్షించుకుందామని అన్నారు. నిర్వాహకులు చెరుకువాడ రంగసాయి భూమాతను రక్షించుకుందామని ప్రతిజ్ఞ నిర్వహించి ఆసుపత్రి ప్రాంగణంలో మొక్కలను నాటారు. కార్యక్రమంలో సిస్టర్ ప్లాబిలా, సిస్టర్ అనిత్, యలమంచిలి శ్రీనివాస్, అరసవల్లి సుబ్రమణ్యం పాల్గొన్నారు.

## బాల త్రిపుర సుందరి అమ్మవారికి 105 గ్రాముల వెండి విరాళం



భీమవరం ఏప్రిల్ 22. శ్రీ చక్ర  భీమవరం మెంటేవారి తోటలోని శ్రీవిజయ కనకదుర్గ శ్రీచక్ర సహిత బాల త్రిపుర సుందరి అమ్మవారి వెండి పీఠానికి దాతలు విరాళాలు అందిస్తున్నారు. మంగళవారం పట్టణానికి చెందిన కోళ్ల విజయ్ కుమార్, సుకన్య దంపతులు 105 గ్రాముల వెండిని విరాళంగా ఆలయ ఆలయ అభివృద్ధి కమిటీకి  అందించారు. ఆలయ అర్చకులు పూజలు చేసి దాతలకు అమ్మవారి చిత్రపటాన్ని అందించారు. అమ్మవారి వెండి పీఠానికి దాతలు ముందుకు వచ్చిన విరాళాలు అందిస్తున్నారని కమిటీ సభ్యులు  తెలిపారు

## ఉష్ణోగ్రతలలు తీవ్రతపై  ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకోవాలి :డాక్టర్ చప్పిడి




రామచంద్రపురం, ఏప్రిల్ 22(శ్రీచక్ర)ఎండ తీవ్రత ఎక్కువగా ఉండి ఉష్ణోగ్రతలు బాగా పెరుగుతున్నాయని ప్రజలంతా తగు జాగ్రత్తలు తీసుకోవాలని అలయన్స్ క్లబ్స్ ఇంటర్నేషనల్ పాస్ట్ డైరెక్టర్ రాష్ట్ర శెట్టిబలిజ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ డాక్టర్ చప్పిడి వెంకటేశ్వరరావు అన్నారు .స్థానిక తూరంగి స్వామి అయ్యప్ప స్వామి గుడి ఎదురుగా శ్రీ పద్మారామ్ క్లబ్ అధ్యక్షులు తెలగాని వీరభద్రరావు ఆధ్వర్యంలో బాటసారు లకు మజ్జిగ పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ప్రజలు సాధ్యమైనంత వరకు మధ్యాహ్నం 12 గంటల నుండి నాలుగు గంటల వరకు బయట తిరగరాదని పిల్లలు వృద్ధులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఎంతో మనకి అవసరమైన పని ఉంటే తప్పించి ఎండలో బయట తిరగకూడదని ఎక్కువ నీరు సుమారు మూడు నుంచి నాలుగు లీటర్ల  త్రాగాలని అలాగే పుచ్చకాయలు కర్బూజా, కీర,లాంటి ఎక్కువగా పండ్లు తీసుకోవాలని ఈ సందర్భంగా డాక్టర్ చప్పిడి తెలిపారు. సౌత్ ఇండియా మల్టిపుల్ కౌన్సిల్ కోశాధికారి వనం శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రతిరోజు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తామని తెలియజేశారు. కార్యక్రమంలో  కిరణ్ కుమార్ సత్యనారాయణ సత్యనారాయణ తేజ తదితరులు  పాల్గొన్నారు.

### నేడు మంత్రి సుభాష్ చే కాజులూరులఛ రక్తదాన శిబిరం ప్రారంభం


కాజులూరు, ఏప్రిల్ 22( శ్రీచక్ర) బుదవారం ఉదయం 10గంటలకు కాజులూరు మండలం మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు రెడ్ క్రాస్ సొసైటీద్వారా  థలసేమియావ్యాధి గల చిన్నారుల సహాయార్థం రక్తదాన శిబిరం  నిర్వహించనున్నట్లు  కాజులూరు ఎంపీడీవో జె. రాంబాబు పేర్కొన్నారు. ఈ రక్తదాన శిబిరాన్ని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ ప్రారంబించనున్నారని ఆయన తెలిపారు. రక్తదానం అనేది మానవ సేవ,ఇతరుల ప్రాణాలను కాపాడే మార్గం అని కావున ప్రజలు ఎక్కువ సంఖ్యలో పాల్గొని మానవతా దృక్పధంతో రక్త దానం చేసి ప్రాణాలు కాపాడవలసినదిగా వాసంశెట్టి సుభాష్ పేర్కొన్నారు. విషయాన్ని మండలపరిషత్ అభివృద్ధి అధికారి జె.రాంబాబు తెలియజేశారు.



## పోలవరం ప్రాజెక్టు నిర్వాసితుల జీవన పరిస్థితులు మెరుగుపరుస్తాం..

బట్టాయిగూడెం జీలుగుమిల్లి ,ఏప్రిల్, 22: (శ్రీ చక్ర) పోలవరం ప్రాజెక్టు నిర్వాసితులకు మెరుగైన జీవన పరిస్థితులు కల్పించేందుకు ప్రత్యేక  ప్రణాళిక రూపొందించి అమలు చేస్తామని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి మరియు జిల్లా ఇన్చార్జి మంత్రివర్యులు నాదెండ్ల మనోహర్ చెప్పారు. మంగళవారం బుట్టాయిగూడెం మండలం రెడ్డి గణపవరం లోని ఆర్ అండ్ ఆర్ కాలనీలో పోలవరం ప్రాజెక్ట్ నిర్వాసితులకు అంత్యోదయ అన్న యోజన కార్డులను అందజేశారు. ఈ సందర్భంగా కాలనీలోని నిర్వాసితుల సమస్యలను మంత్రి అడిగి తెలుసుకున్నారు.  ఈ సందర్భంగా మంత్రి నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ అత్యంత ప్రతిష్టాత్మకమైన జాతీయ  బహుళార్ధసాధక సాగునీటి ప్రాజెక్ట్ అయిన పోలవరం  ప్రాజెక్ట్ నిర్మాణానికి తమ భూములు త్యాగంచేసిన 35 వేల మంది నిర్వాసితుల త్యాగాలను తమ ప్రభుత్వం ఎప్పటికీ మరచిపోదని, వారిని ప్రభుత్వం అన్నివిధాలా ఆదుకుంటుందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇటీవల పోలవరం పర్యటన సందర్భంగా నిర్వాసితుల సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని, వాటిపై ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించి నిర్వాసితులకు పూర్తిస్థాయిలో న్యాయం అందే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారన్నారు.  నిర్వాసితులకు  ఆహార భద్రతాకీ అంత్యోదయ అన్నా యోజన కార్డులు అందజేసి వారికి  ప్రతినెలా 35 కేజిల బియ్యన్ని ఉచితంగా అందిస్తున్నామన్నారు. నిర్వాసితుల కుటుంబాలలోని యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పిస్తామని, ఇందుకోసం ప్రత్యేక సర్వేని నిర్వహిస్తామన్నారు. అనంతరం జీలుగుమిల్లి మండలంలోని ఎర్రవరం గ్రామ పునరావాస కాలనీలో రోడ్లు, డ్రైనేజీ, తాగునీరు, విద్యా, వైద్యం తదితర మౌలిక సదుపాయాలను ఆరు నెలలులోగా కల్పించాలని అధికారులను మంత్రి ఆదేశించారు. కాలనీలలో ఎట్టిపరిస్థితులలోను త్రాగునీటి సమస్యలు తలెత్తకుండా  చూడాలని, అవసరమైతే ట్యాంకర్ల  ద్వారా నీటిని సరఫరా చేయాలని అధికారులను మంత్రి ఆదేశించారు.  పోలవరం నియోజకవర్గంలో రోడ్డు అభివృద్ధికి గత ఆర్థిక సంవత్సరంలో ఇప్పటికే 27 కోట్ల రూపాయలు





ఖర్చు చేశామని ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో మరో 20 కోట్ల రూపాయలు మంజూరు చేస్తామని మంత్రి చెప్పారు. నిర్వాసితులకు నిబంధనల మేరకు పరిహారాన్ని పూర్తిస్థాయిలో అందిస్తామన్నారు. రాష్ట్రంలో 4.64 కోట్ల రైస్ కార్డు హోల్డర్లకు ప్రతినెల బియ్యన్ని అందిస్తున్నామన్నారు. కొత్త రేషన్ కార్డుల జారీని త్వరలో చేపడతామని మంత్రి చెప్పారు. కూటమి ప్రభుత్వం సంక్షేమంతో పాటు అభివృద్ధి కూడా సమాన ప్రాధాన్యతనిస్తున్నదని, రాష్ట్రంలోని 63 లక్షల మందికి ప్రతినెల 2 వేల 700 కోట్ల రూపాయలను పెన్షన్లుగా అందిస్తున్నామన్నారు. రానున్న విద్యా సంవత్సరం నుండి 9 వేల 600  రూపాయలతో తల్లికి వందనం పథకం  ద్వారా కుటుంబంలో పథకం వర్తింప చేస్తామన్నారు. రాష్ట్ర పౌర సరఫరాల శాఖ కమిషనర్ సౌరబ్ గౌర్  మాట్లాడుతూ  పోలవరం ప్రాజెక్ట్ నిర్వాసితులకు అంత్యోదయ అన్నా యోజన కార్డులు అందించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశించిన వెంటనే పునరావాస కాలనీలో మొదటివిడతలో సర్వే చేసి కార్డులు అందిస్తున్నామని, ఇంకా అర్హులైవరైనా ఉంటే వారికి కూడా అందిస్తామన్నారు. జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి మాట్లాడుతూ  ముంపు గ్రామాలలో గ్రామ సభలు నిర్వహించి  పోలవరం ప్రాజెక్ట్ నిర్వాసిత కుటుంబాలకు ప్యాకేజి తో పాటు ఆయా కుటుంబాలు జీవన ప్రమాణాల స్థాయిని పెంచేందుకు వారికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నమన్నారు.  పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు మాట్లాడుతూ  పేదల, రైతుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం ఎంతో ప్రాధాన్యతను ఇస్తున్నదన్నారు. ఎన్నడూలేని విధంగా రైతుల నుండి సేకరించిన ధాన్యానికి 6 నుండి 24 గంటలలోగా వారి ఖాతాలకు కూటమి ప్రభుత్వం సొమ్ము జమచేసిందన్నారు. 18 సంవత్సరాల వయస్సు నిండిన యువతకు, పెళ్ళైనవారికి కూడా ఆర్ అండ్ ఆర్ ప్యాకేజి అందించాలన్న నిర్వాసితుల విజ్ఞప్తిని పరిలిస్తామని  మంత్రివర్యులుచెప్పారు అని తెలిపారు.కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ పి. ధాత్రిరెడ్డి, ఐటిడిఏ పివో రాములు నాయక్, ఉంగుటూరు శాసన సభ్యులు పత్సమట్ల ధర్మరాజు, ట్రైకార్ చైర్మన్ బొరగం శ్రీనివాస్, ఆర్ టిసి జోనల్ చైర్మన్ రెడ్డి అప్పలనాయుడు, ఆర్డిఓ ఎం.వి. రమణ, తహాశీల్దారు అచ్యుత్, జనసేన నాయకులు కొటికలపూడి గోవిందరాజు, కరాటం సాయి, గడ్డమనుగు రవి, స్థానిక ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొనారు.

## రసాభాసగా రామచంద్రపురం మున్సిపల్ సమావేశం...!

**చేసిన పనులకు బిల్లులే  లేవు మళ్ళీ కొత్తగా పనులా?**
**టెండర్ విధానంతో 15 లక్షలు మున్సిపాలిటీకి  ఆదాపై హర్షం**
**ప్రజా సమస్యలపై పిర్యాదు చేసినా అధికారులకు పట్టదు**
**అజెండాలో రెండవ అంశం ఏకగ్రీవంగా తిరస్కారం**

రామచంద్రపురం, ఏప్రిల్ 22(శ్రీచక్ర)గతంలో రామచంద్రపురం మున్సిపాలిటీ పరిధిలో చేసిన పలు వర్కులకు ఇప్పటికీ బిల్లులు చెల్లించలేదని కొత్తగా వర్కులు ఎందుకని పలువురు మున్సిపల్ కౌన్సిలర్లు ధ్వజమెత్తారు. ఈ మేరకు రామచంద్రపురం మున్సిపల్  చైర్ పర్సన్ గాదంశెట్టి శ్రీదేవి అధ్యక్షతన మంగళవారం జరిగిన సమావేశం రసాభాసగా కొనసాగింది. సమావేశంలో సుమారు 46 అంశాలు గల అజెండాతో వివిధ పనులు ,మున్సిపల్ పరిధిలో అభివృద్ధి కార్యక్రమాలపై చర్చించారు. ఈ సందర్భంగా రెండో అంశంలో పురపాలకసంఘ పరిధిలో డ్రైన్లలో పూడుకలు తీసే నిమిత్తం  44 లక్షల 60వే  రూపాయలతో 9 వర్కులు చేయడానికి సభ ఆమోదానికి రెండో అంశంగా చేర్చారు దీనిపై సభలో కౌన్సిలర్లు అభ్యంతరం వ్యక్తం చేయడంతో తిరస్కరించారు. గతంలో మున్సిపాలిటీ  పరిధిలో  డ్రైన్లలో సిల్ట్ తీయడం జరిగిందని పనులకు ఇప్పటివరకు సొమ్ములు చెల్లించలేదని,అడిగిన పనులకు స్పందన లేకపోగా కొత్తగా  ఈపనులు ఎవరిని అడిగి పెట్టారని పలువురు కౌన్సిలర్లు సభలో ధ్వజమెత్తారు.అడగని పనులకు ఇష్టానుసారం వర్కులు పెడుతున్నారే తప్ప గత నాలుగు సంవత్సరాల నుండి రామచంద్రపురం బస్ స్టేషన్ ఎదురుగా ఉన్న మేజర్ బర్లీ గ్రౌండ్ కు (హిందూ ముస్లిం స్మశాన వాటిక)కనీస సౌకర్యాలు లేవని మెరుగుపరచాలని ప్రతి సమావేశంలో మొత్తుకున్నా ఇప్పటికీ ఆ విషయంలో అధికారులు స్పందించడం లేదని , అలాగే కృత్తివెంటి పేర్రాజు పంతులు గ్రౌండ్లో ఆరోగ్య రీత్యా నిత్యం వాకింగ్ చేసే వందలాదిమందికి ఉపయోగపడే  ఓపెన్ ఎయిర్ జిమ్ము  రిపేరు









వచ్చి నిరుపయోగంగా ఉందని దాన్ని రిపేర్ చేయాలని కోరినప్పటికీ ప్రజలకు ఉపయోగపడే ఇటువంటి సమస్యలుపై అధికారులకు ఎందుకు స్పందించడం లేదని మూడో వార్డు జనసేన కౌన్సిలర్ అంకం శ్రీనివాసు ధ్వజమెత్తారు.అలాగే మున్సిపాలిటీ పరిధిలో సొంతంగా వాడుకో నేందుకు జెసిబి కొనుగోలు విషయంలో 9 అంశాన్ని టెండర్ విధానంలో పిలవాలని కౌన్సిలర్లు సూచించారు. అలాగే గత సమావేశంలో నామినేటెడ్ వర్కులు తిరస్కరించడంతో ప్రస్తుతం వాటిని టెండర్ల విధానం పిలవడం కారణంగా సుమారు 15 లక్షల రూపాయలు మున్సిపాలిటీ ఆదాయం చేకూరిందని సమావేశంలో కౌన్సిలర్లు హర్షం వ్యక్తం చేశారు.25 -28 వార్డులకు సంబంధించి రామదుర్గసెంటర్  అపెక్స్ అపార్ట్మెంట్ ఎదురుగా ఉన్న డ్రైన్ కల్వర్టు పై నుంచి భారీ వెహికిల్స్  వెళ్ళడంతో కల్వర్టు కూలిపోయిందని అధికారులకు తెలియజేసిన 45 రోజులు గడుస్తున్నా ఇప్పటికే ఏ విధమైన చర్యలు చేపట్టలేదని  అవార్డుల్లో ప్రజలు నిత్యం డ్రైనేజీ సమస్య ఎదుర్కొంటున్నట్లు 25 వ వార్డు కౌన్సిలర్ సభ దృష్టికి తీసుకువచ్చారు.దీంతో వాహనచోధకులు, వృద్ధులు, నిత్యం ప్రమాదాలు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సమావేశంలో మున్సిపల్ అధికారులు, కౌన్సిలర్లు, తదితరులు హాజరయ్యారు.

## కాజులూరుకు మొదలైన కరెంటు కష్టాలు

### తరచూ అంతరాయం వినియోగధారులు ఆందోళన




కాజులూరు, ఏప్రిల్ 22( శ్రీచక్ర)వేసవి వస్తుందంటేనే విద్యుత్ వినియోగదారులకు ఎప్పుడు కరెంటు ఉంటుందో ఎప్పుడు పోతాదో తెలియని పరిస్థితి అలాంటి పరిస్థితి కాజులూరు మండలానికి గత రెండు రోజుల నుండి దాపరించింది. ప్రభుత్వ అధికారకంగా కరెంటు కటింగ్ లేకపోయినప్పటికీ. కాజులూరు మండల ఆర్యవటం సబ్ స్టేషన్ పరిధిలో విద్యుత్ అంతరాయం తరచూ ఏర్పడుతుంది. ముఖ్యంగా మంగళవారం మధ్యాహ్నం నుండి సాయంత్రం వరకు గొల్లపాలెం పరిసరప్రాంల్లో విద్యుత్తు అంతరాయం ఏర్పడింది. దీంతో విద్యుత్ వినియోగదారులకు కరెంటు కష్టాలు తప్పడం లేదు. సందర్భంగా ఏఈ వీర్రెడ్డిని వివరణ కోరగా టెక్నికల్ ప్రాబ్లం తో విద్యుత్ అంతరం ఏర్పడుతుందని అధికారకంగా ఏ విధమైన కటింగ్ లేదని తెలిపారు . ఇటీవల గొల్లపాలెం సబ్టేషన్ ఏఈ గా బాధ్యతలు స్వీకరించిన ఈయన గత రెండు రోజుల నుండి తరచూ విద్యుత్ అంతరాయం ఏర్పడినా ప్రత్యేక శ్రద్ధ చూపటం లేదని వినియోగదారులు ఆరోపిస్తున్నారు. అలాగే శీల చేదువాడ తదితరు గ్రామాల్లో కూడా విద్యుత్ అంతరాయం తరచూ ఏర్పడుతుందని పలువురు వినియోగదారులు ఈ సందర్భంగా తెలియజేశారు. ప్రభుత్వ అధికారికంగా విద్యుత్ కటింగ్ లేకపోయినప్పటికీ ఇలాంటి తరచూ జరుగుతున్న అంతరాయాలపై ఉన్నతాధికారులు ప్రత్యేకత తీసుకుని విద్యుత్ వినియోగదారులకు ఎటువంటి అంతరాయం కలగకుండా చూడాలని కాజులూరు మండలంలో పలు గ్రామాల చెందిన విద్యుత్ వినియోగదారులు కోరుతున్నారు.

## లక్ష కోట్ల పనులకు మోడీ శంకుస్థాపనలు

అమరావతి, ఏప్రిల్ 22, ఏపీ రాజధాని అమరావతిలో ప్రధాని మోదీ లక్ష కోట్ల విలువైన పనులకు శంకుస్థాపన చేస్తారని ఏపీ క్యాబినెట్ సబ్ కమిటీ తెలిపింది. మే 2న ప్రధాని మోదీ అమరావతి పర్యటనపై క్యాబినెట్ సబ్ కమిటీ సమావేశమైంది. ప్రధాని పర్యటనకు పకడ్బందీ ఏర్పాట్లతో పాటు జన సమీకరణ, ట్రాఫిక్ కంట్రోల్, ప్రజలకు కల్పించాల్సిన ఇతర ఏర్పాట్లపై మంత్రి వర్గ ఉప సంఘంలో చర్చించారు.ఇప్పటికే ఏర్పాట్లకు సంబంధించి అధికారులకు వేర్వేరుగా బాధ్యతలు అప్పగించినట్లు మంత్రి నారాయణ తెలిపారు. ప్రధాని పాల్గొనే అన్ని కార్యక్రమాల గురించి చర్చించామన్నారు. ప్రధాని మోదీ అమరావతిలో లక్ష కోట్ల విలువైన పనులకు శంకుస్థాపన చేస్తారని, ఆ తర్వాత పనులు శరవేగంగా జరుగుతాయని మంత్రి పయ్యావుల కేశవ్ తెలిపారు."ప్రధాని మోదీ వచ్చే నెల 2న మధ్యాహ్నం 3 గంటలకు అమరావతికి వస్తారు. సాయంత్రం 5 గంటల వరకు కార్యక్రమం ఉంటుంది. జన సమీకరణపై చర్చ జరిగింది. ట్రాఫిక్ కంట్రోల్ పై సీఆర్డీఏ, నేషనల్ హైవేస్ తో చర్చ జరిగింది. అధికారులకు వర్క్ ఎలాట్ మెంట్ జరిగింది. 5లక్షల మంది జనం వస్తారని అంచనా" అని మంత్రి నారాయణ తెలిపారు.కోసం రైతులు భూమి ఇచ్చారు. వారికి ధన్యవాదాలు తెలిపే వేదికగా మోదీ సభ ఉంటుంది. వివిధ నియోజకవర్గాల నుంచి నేతలు, క్యాడర్ సామాన్య జనం హాజరవుతారు" అని మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు.

## సంప్రదాయ బద్ధంగా శ్రీవారి కళ్యాణ మహోత్సవం

**పట్టు వస్త్రాలను అందించిన కేంద్ర మంత్రి వర్మ సతీమణి దేవి, ఎమ్మెల్యే అంజిబాబు సతీమణి సత్యవాణి**



భీమవరం ఏప్రిల్ 22 శ్రీచక్ర  జై గోవింద .. జై జై గోవింద .. గోవింద నామ స్మరణతో భీమవరం శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం మారుమ్రోగింది. భీమవరం హౌసింగ్ బోర్డ్ కాలనీ శ్రీపద్మావతి సమేత వెంకటేశ్వరస్వామి ఆలయంలో మంగళవారం రాతి స్వామివారి కళ్యాణ మహోత్సవాన్ని వేద మంత్రాలతో నిర్వహించారు. కేంద్ర మంత్రి శ్రీనివాస వర్మ సతీమణి దేవి, ఎమ్మెల్యే అంజిబాబు సతీమణి సత్యవాణి లు పట్టు వస్త్రాలను అందించారు. అనంతరం వేద పండితులచే కళ్యాణ మహోత్సవాన్ని నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు స్వామివారి కళ్యాణ మహోత్సవాన్ని తిలకించారు. ఆలయ అధ్యక్షులు కంతేటి వెంకటరాజు దంపతులు, మందిర కార్యదర్శి కుక్కల బాల, సరిపడకల రామారావు,  జానపాటి మధు, పెన్నడ శ్రీను, కడలి వెంకటేశ్వరరావు, అల్లు రామారావు, కడలి ఫణి కుమార్, అల్లం రమేష్, నళిని మోహన్, ఏడిద త్రిమూర్తులు, పద్మావతి మహిళా పారాయణం బృందం పాల్గొన్నారు.

# స్పోర్ట్స్ న్యూస్

## భార్యతో గొడవ, గృహ హింస కేసు.. కోటి రూపాయలు డిమాండ్..!

తన వ్యక్తిగత జీవితం గురించి వస్తున్న వార్తలపై భారత మాజీ క్రికెటర్, వ్యాఖ్యాత అమిత్ మిశ్రా వివరణ ఇచ్చారు. క్రికెటర్ అమిత్ మిశ్రా భార్య గృహ హింస కేసు నమోదు చేసి పరిహారంగా కోటి రూపాయలు డిమాండ్ చేసిందని వార్తల్లో ప్రచారం జరుగుతోంది. ఈ క్రమంలో క్రికెటర్ సోషల్ మీడియాలో ఒక పోస్ట్ ద్వారా ఈ మొత్తం విషయంలో స్పష్టత ఇచ్చాడు. తనపై వస్తున్న వార్తలన్నీ అబద్ధమని చెబుతూ అమిత్ మిశ్రా నిరాశను వ్యక్తం



చేశాడు.అమిత్ మిశ్రా ఎక్స్(ట్విట్టర్) వేదికగా.."మీడియాలో ప్రసారం అవుతున్న వార్తలతో చాలా నిరాశ చెందాను. నేను ఎప్పుడూ మీడియాను గౌరవిస్తాను, కానీ వార్తలు కచ్చితమైనవే అయినప్పటికీ ఉపయోగించిన ఫోటో నాది, ఇది పూర్తిగా తప్పు. నాకు ఆపాదించబడని కథనాలకు నా ఫోటోను ఉపయోగించడాన్ని వెంటనే ఆపాలి. లేకుంటే చట్టపరమైన చర్యలు తీసుకోవలసి వస్తుంది.'' అని అమిత్ మిశ్రా హెచ్చరించారు.అమిత్ మిశ్రా భారత్ తరపున 22 టెస్టుల్లో 76 వికెట్లు, 36 వన్డేల్లో 64 వికెట్లు, 10 టీ20 అంతర్జాతీయ మ్యాచ్‌ల్లో 16 వికెట్లు పడగొట్టడం గమనార్హం. ఫస్ట్ క్లాస్ క్రికెట్‌లో 152 మ్యాచ్‌ల్లో 535 వికెట్లు పడగొట్టాడు. అయితే అంతర్జాతీయ క్రికెట్‌లో అంతగా విజయవంతం కాలేదు. ఇది కాకుండా అమిత్ మిశ్రా ఇండియన్ ప్రీమియర్ లీగ్‌లో అత్యంత విజయవంతమైన బౌలర్లలో ఒకరు. అమిత్ మిశ్రా 162 మ్యాచ్‌ల్లో 174 వికెట్లు పడగొట్టాడు. ఇందులో 3 హ్యాట్రిక్‌లు ఉన్నాయి. 2008లో ఢిల్లీ క్యాపిటల్స్ తరపున డెక్కన్ ఛార్జర్స్‌పై , 2011లో పంజాబ్ కింగ్స్‌పై డెక్కన్ ఛార్జర్స్ తరఫున, 2013లో సన్‌రైజర్స్ హైదరాబాద్ తరఫున పుణె వారియర్స్‌పై హ్యాట్రిక్ సాధించాడు. అమిత్ మిశ్రా చివరిసారిగా ఐపీఎల్ 2024 సీజన్‌లో లక్నో సూపర్ జెయింట్స్ తరఫున ఆడాడు.

## ఎద్దులా ఉన్నాడు.. జోకర్‌లా మారాడు! రూ. 12 కోట్లు దండుగ!

కోల్‌కతా నైట్‌రైడర్స్(కేకేఆర్) విధ్వంసకర ఆల్‌రౌండర్ ఆండ్రీ రస్సెల్‌పై అభిమానులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఎద్దులా ఉన్న రస్సెల్.. జోకర్‌లా మారడని మండిపడుతున్నారు. ఐపీఎల్ 2025 సీజన్‌లో ఆండ్రీ రస్సెల్ దారుణంగా విఫలమయ్యాడు. ఇప్పటి వరకు జరిగిన మ్యాచ్‌లో రస్సెల్.. 4, 5, 1, 7, 17 , 21 పరుగులే చేశాడు. బౌలింగ్‌లో ఐదు ఇన్నింగ్స్‌ల్లో 6 వికెట్లు తీసాడు.ముఖ్యంగా గుజరాత్ టైటాన్స్‌తో సోమవారం జరిగిన మ్యాచ్‌లో రస్సెల్..15 బంతుల్లో 21 పరుగులే చేసి వెనుదిరిగాడు. 199 పరుగుల లక్ష్యచేధనలో బాధ్యతాయుతంగా ఆడాల్సిన రస్సెల్.. కేవలం ఓ సిక్స్, మూడు బౌండరీలు బాది రషీద్ ఖాన్ బౌలింగ్‌లో స్టంపౌటయ్యాడు. బౌలింగ్‌లో ఒకే ఒక్క ఓవర్ వేసి 13 పరుగులు సమర్పించుకున్నాడు. ఈ సీజన్‌లో అతని పేలవ ఫామ్ కేకేఆర్ విజయవకాశాలను



దెబ్బతీస్తోంది. పంజాబ్ కింగ్స్‌తో 111 పరుగుల లక్ష్యాన్ని కేకేఆర్ చేధించలేకపోయింది. క్రీజులో ఉండి గెలిపించాల్సిన రస్సెల్ ఆఖరి వికెట్‌గా వెనుదిరిగి జట్టు ఓటమికి కారణమయ్యాడు.గత సీజన్‌లో 19 వికెట్లతో పాటు 222 పరుగులు చేసిన రస్సెల్‌ను కేకేఆర్ రూ. 12 కోట్లకు రిటైన్ చేసుకుంది. ఒకప్పుడు ఒంటి చేత్తో మ్యాచ్‌లను గెలిపించిన రస్సెల్.. ఇప్పుడు భారీ షాట్లు ఆడేందుకే తడబడుతున్నాడు. ఈ క్రమంలోనే రస్సెల్ పని అయిపోయిందని, అతన్ని తుది జట్టులో నుంచి తప్పించడం ఉత్తమమని ఫ్యాన్స్.. కేకేఆర్‌కు సూచిస్తున్నారు. ఈ సీజన్‌తోనే రస్సెల్ కెరీర్ ముగిసినట్లేనని, వచ్చే సీజన్‌లో అన్‌సోల్డ్‌గా నిలుస్తాడని ఫ్యాన్స్ కామెంట్ చేస్తున్నారు. రస్సెల్ కారణంగా కేకేఆర్‌కు రూ. 12 కోట్ల బొక్క అని అభిప్రాయపడుతున్నారు.ఇప్పటి వరకు 8 మ్యాచ్‌లు ఆడిన కేకేఆర్.. మూడు విజయాలు మాత్రమే నమోదు చేసి పాయింట్స్ టేబుల్‌లో ఏడో స్థానంలో కొనసాగుతోంది. ఈ సీజన్‌లో కేకేఆర్ ఇంకా 6 లీగ్ మ్యాచ్‌లు ఆడాల్సి ఉంది. కేకేఆర్ ప్లే ఆఫ్స్ చేరాలంటే ఈ 6 మ్యాచ్‌ల్లో ఐదు గెలవాలి. అప్పుడే 16 పాయింట్లతో ప్లే ఆఫ్స్‌కు అర్హత సాధిస్తుంది. ఒక్క మ్యాచ్ ఓడినా.. ఇతర జట్ల ఫలితాలు, నెట్‌రన్‌రేట్‌పై ఆధారపడాల్సి ఉంటుంది. మూడు ఓడితే మాత్రం అధికారికంగా టోర్నీ నుంచి నిష్క్రమిస్తోంది.

## కేకేఆర్‌లో అతనొక్కడు ఔట్- జీటీ వైపు పరుగెత్తిన విజయం!

ఐపీఎల్ 2025లో భాగంగా తాజాగా ఈడెన్ గార్డెన్స్ వేదికగా కోల్‌కతా నైట్ రైడర్స్ తో జరిగిన మ్యాచులో గుజరాత్ టైటాన్స్ విజయం సాధించింది. 39 పరుగుల తేడాతో గెలుపొందింది.199 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన కేకేఆర్.. నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్లు కోల్పోయి 159 పరుగులు మాత్రమే చేయగలిగింది. కెప్టెన్ అజింక్యా రహానే (36 బంతుల్లో 5 ఫోర్లు, 1 సిక్స్ సాయంతో 50) హాఫ్ సెంచరీ చేశాడు. యాండ్రూ రసెల్ 15 బంతుల్లో 3 ఫోర్లు



1 సిక్స్ సాయంతో 21 కాసేపు దూకుడుగా ఆడి ఔట్ అయ్యాడు. ఇతడు ఔట్ అవ్వడం జీటీకి మరింత కలిసి వచ్చింది. చివర్లో రింకూ సింగ్ (14 బంతుల్లో 1 ఫోర్, 1 సిక్స్ 17 పరుగులు), రఘువంశీ (13 బంతుల్లో 27 నాటౌట్ ) పరుగులు చేశారు. ప్రసిద్ధ్ కృష్ణ, రషీద్ ఖాన్ తలో రెండు వికెట్లు తీయగా, సిరాజ్, ఇషాంత్ శర్మ, వాష్టింగ్టన్ సుందర్, సాయి కిశోర్ తలో వికెట్ తీశారు.అంతకుముందు బ్యాటింగ్ చేసిన గుజరాత్ టైటాన్స్ భారీ స్కోరు చేసింది. నిర్ణీత 20 ఓవర్లలో 3 వికెట్లు కోల్పోయి 198 పరుగులు చేసింది. కెప్టెన్ శుభ్‌మన్ గిల్ (55 బంతుల్లో 90; 10 ఫోర్లు, 3 సిక్స్‌లు) సెంచరీ చేసే అవకాశాన్ని కాస్తలో చేజార్చుకున్నాడు. సాయి సుదర్శన్ (36 బంతుల్లో 52; 6 ఫోర్లు, 1 సిక్స్) మరోసారి హాఫ్ సెంచరీతో మెరిశాడు. వీరిద్దరు కలిసి తొలి వికెట్‌కు 114 పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పారు. సుదర్శన్ 33 బంతుల్లో, గిల్ 34 బంతుల్లో అర్ధ శతకాలు చేశారు. వీరిద్దరూ ఒకే ఓవర్‌లో హాఫ్ సెంచరీలు చేయడం విశేషం. జోస్ బట్లర్ (23 బంతుల్లో 41×; 8 ఫోర్లు) దూకుడు ప్రదర్శన చేశాడు. రాహుల్ తెవాతియా (0) డకౌట్ గా వెనుదిరిగాడు. ఆఖర్లో షారుక్ ఖాన్(11×) పరుగులు చేశాడు. కోల్‌కతా బౌలర్లలో వైభవ్ అరోరా, హర్షిత్ రాణా, రస్సెల్ తలో వికెట్ తీశారు.

## కోహ్లీ బ్యాట్ కావాలంటూ ఏడ్చేసిన మరో క్రికెటర్!

ఐపీఎల్ 2025లో భాగంగా తాజాగా జరిగిన రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు వర్సెస్ పంజాబ్ కింగ్స్ మ్యాచులో విరాట్ కోహ్లీ ఎంతో అగ్రిగెసివ్‌గా కనిపించిన సంగతి తెలిసిందే. పంజాబ్ కింగ్స్ ఆటగాళ్లు శ్రేయస్ అయ్యర్, నెహాల్ వధేరాతో దూకుడుగా ప్రవర్తిస్తూ చర్చనీయాంశమయ్యాడు. అయితే ఇదే సమయంలో పంజాబ్ కింగ్స్ కు చెందిన ఓ యంగ్ ప్లేయర్ విషయంలో తన మంచి మనసు కూడా చాటుకున్నాడు విరాట్ కోహ్లీ. ప్రస్తుతం ఈ



విషయం ఎంతో మంది యువ ఆటగాళ్లకు స్ఫూర్తిగా, ఆదర్శంగా నిలిచింది. ఇంతకీ విరాట్ ఏం చేశాడంటే?ఈ మ్యాచ్ మహారాజా యదవీంద్రా సింగ్ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియం వేదికగా జరిగింది. ఈ గేమ్ లో దేవ్‌దత్ పడిక్కల్ (61; 35 బంతుల్లో 5 ఫోర్లు, 4 సిక్స్‌లు)తో కలిసి విరాట్ కోహ్లీ (73×; 54 బంతుల్లో 7 ఫోర్లు, 1 సిక్స్) అద్భుతమైన ఇన్నింగ్స్ ఆడడంతో.. ఆర్సీబీకి ఈ సీజన్ లో బయటి స్టేడియాల్లో వరుసగా ఐదో విజయం దక్కింది.అయితే ఈ మ్యాచ్ విజయం అనంతరం పంజాబ్ కింగ్స్ యంగ్ బ్యాటర్ ముషీర్ ఖాన్.. విరాట్ కోహ్లీ చేసిన పని గురించి బయట పెట్టాడు. "నేను విరాట్ భయ్యా ముందు భావోద్వేగానికి గుర్యయాను. ఎంతో ఏడ్చాను. 'మీ బ్యాటుతో ఎన్నో పరుగులు సాధించాను, సర్ఫరాజ్ అన్నయ్య మీ బ్యాటును ఉపయోగించుకునేందుకు నాకిచ్చాడు. దాంతో చాలా పరుగులు చేశాను' అని చెప్పాను.ఆ తర్వాత విరాట్ కోహ్లీ తనకు ఇచ్చిన బ్యాట్ ను టీమ్ మేట్స్ కు చూపిస్తూ ఎంతో సంతోషపడిపోయాడు ముషీర్ ఖాన్. విరాట్ కోహ్లీకి కృతజ్ఞతలు తెలిపాడు. విరాట్ అంతే తనకు చెప్పలేనంత అభిమానమని.. మనసులోని మాటను బయటపెట్టాడు. ప్రస్తుతం దీనికి సంబంధించిన ఫొటోలు, వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ గా మారాయి. కాగా, ముషీర్ ఖాన్ ను మెగా వేలంలో పంజాబ్ కింగ్స్ రూ.30 లక్షలకు కొనుగోలు చేసింది. అయితే ఈ సీజన్ లో అతడు ఇప్పటివరకు ఒక్క మ్యాచ్ కూడా ఆడలేదు.

## పెళ్లిరోజునే పండంటి పాపకు జన్మనిచ్చిన స్టార్ బ్యాడ్మింటన్ క్రీడాకారిణి





స్టార్ బ్యాడ్మింటన్ ప్లేయర్ గుత్తాజ్వాల తమిళ నటుడు విష్ణు విశాల్ తమ అభిమానులకు గుడ్ న్యూస్ చెప్పారు. తాము తల్లిదండ్రులైనట్లు సోషల్ మీడియా ద్వారా ప్రకటించారు. గుత్తా జ్వాలా పండంటి ఆడబిడ్డకు జన్మనిచ్చినట్లు విష్ణు విశాల్ ఎక్స్‌లో పోస్టు పెట్టారు. ఇవాళ తమ 4వ వివాహ వార్షికోత్సవం అని తెలిపారు. ఇదే రోజు తమకు ఆ దేవుడు గిఫ్ట్‌గా పాపను ఇచ్చాడని తన పోస్ట్‌లో రాసుకొచ్చారు.'మాకు ఒక ఆడపిల్ల పుట్టింది. ఆర్యన్ ఇప్పుడు అన్నయ్య అయ్యాడు. ఈ రోజు మా 4వ వివాహ వార్షికోత్సవం. అదే రోజున మేము ఆ భగవంతుడి నుంచి ఈ బహుమతిని అందుకోవడం సంతోషంగా ఉంది' అంటూ ట్వీట్ పెట్టారు. ప్రస్తుతం ఈ ట్వీట్ వైరల్ అవుతోంది. ఇది చూసిన అభిమానులు, నెటిజన్లు, పలువురు సినీ, క్రీడా ప్రముఖులు గుత్తా జ్వాలా- విష్ణు విశాల్ జంటకు శుభాకాంక్షలు తెలుపుతున్నారు.2005లో చేతన్ ఆనంద్ ని ప్రేమించి పెళ్లాడిన గుత్తాజ్వాల 2011లో విడిపోయారు. అప్పటినుంచి కెరీర్ పైనే దృష్టిపెట్టిన గుత్తా ఆ తర్వాత తమిళ హీరో విష్ణువిశాల్ తో ప్రేమలో పడింది. ఆ తర్వాత పెద్ద అంగీకారంతో 2021 ఏప్రిల్ 22న వివాహబంధంతో ఒక్కటయ్యారు. ఇక కాస్ట్యూమ్ డిజైనర్ రజనీ నటరాజ్‌తో 2011లో విష్ణు విశాల్ పెళ్లి జరిగింది. కొన్ని కారణాల వల్ల 2018లో వీరు విడాకులు తీసుకున్నారు. ఈ జంటకు ఓ కుమారుడు ఆర్యన్ ఉన్నాడు. ప్రస్తుతం ఆర్యన్ విష్ణు విశాల్ దగ్గరే పెరుగుతున్నట్లు తెలుస్తోంది.

## శ్రేయాస్ అయ్యర్‌పై ట్రోల్స్.. కౌంటర్ ఇచ్చిన శ్రేష్టా అయ్యర్





బెంగుళూరు: పంజాబ్ కింగ్స్ కెప్టెన్ శ్రేయాస్ అయ్యర్‌పై ఆన్‌లైన్ ట్రోల్స్ ఎక్కువయ్యాయి. ఐపీఎల్‌లో రాయల్ ఛాలెంజర్స్ బెంగుళూరుతో జరిగిన మ్యాచ్‌లో పంజాబ్ ఓడిపోయింది. ఆ మ్యాచ్‌లో శ్రేయాస్ పెద్దగా పర్ఫార్మ్ చేయలేదు. దీంతో అతన్ని సోషల్ మీడియాలో టార్గెట్ చేశారు. కోహ్లీ ఫ్యాన్స్ శ్రేయాస్‌పై కామెంట్స్ చేశారు. చిన్నస్వామి స్టేడియంలో జరిగిన మ్యాచ్‌లో ఆర్సీబీఐ పంజాబ్ నెగ్గింది, కానీ ఏప్రిల్ 20వ తేదీన జరిగిన మ్యాచ్‌లో మాత్రం అయ్యర్ జట్టు ఓటమి పాలైంది.శ్రేయాస్‌ను టార్గెట్ చేయడాన్ని అతని సోదర శ్రేష్టా అయ్యర్ తప్పుపట్టారు. ఆమె తన ఇన్‌స్టా స్టోరీలో రియాక్ట్ అయ్యారు. కుటుంబాన్ని నిందించడం నిరుత్సాహపరుస్తుందని ఆమె పేర్కొన్నారు. స్టేడియంలో ఉన్నా.. దూరంగా ఉన్నా.. తమ మద్దతు జట్టుకు ఉంటుందన్నారు. తనపై వేలి ఎత్తి చూపడం అంటే అది మీ మైండ్‌సెట్‌ను ప్రజెంట్ చేస్తుందన్నారు. లెక్కలేనన్ని మ్యాచ్‌లను ప్రత్యక్షంగా చూశానని, ఎన్నో మ్యాచుల్లో జట్టు విజయం సాధించిందని, కనబడకుండా ట్రోలింగ్ చేయడం అంటే వాస్తవాలను గ్రహించలేకపోవడమే అని శ్రేష్టా తన ఇన్‌స్టా స్టోరీలో చెప్పింది.

## 14 ఏళ్ల వైభవ్ సూర్యవంశీ చదువును వదిలేశాడా?

బీహార్‌కు చెందిన వైభవ్ సూర్యవంశీ కేవలం 14 ఏళ్ల వయస్సులోనే క్రికెట్ ప్రపంచంలో ఎంతగానో గుర్తింపు పొందాడు. అందరూ వైభవ్ సూర్యవంశీ గురించి మాట్లాడుకుంటున్నారు. ఇంత చిన్న వయస్సులో ఐపీఎల్ లాంటి పెద్ద ప్లాట్‌ఫాంలోకి ప్రవేశించడం ఒక కలను నిజం చేసుకోవడమే. వైభవ్ సూర్యవంశీ ఆత్మవిశ్వాసం, అద్భుతమైన బ్యాటింగ్, మైదానంలో ఫియర్‌లెస్ ఆటిట్యూడ్ చూసి అందరూ ఆశ్చర్యపోతున్నారు. క్రికెట్‌లో కెరీర్‌ను ఏర్పరచుకోవడానికి వైభవ్ సూర్యవంశీ ఇంత చిన్న వయస్సులోనే చదువు మానేశాడా.. అనే ప్రశ్నలు కూడా తలెత్తుతున్నాయి. ఈ క్రమంలో వైభవ్ సూర్యవంశీ చదువు, క్రికెట్ వరకు అతని ప్రయాణం గురించి తెలుసుకుందాం.వైభవ్ సూర్యవంశీ బీహార్‌కు చెందిన ఒక యువ క్రికెటర్. వైభవ్ సూర్యవంశీ చిన్న వయస్సులోనే తన కృషి, ప్రతిభతో క్రికెట్ ప్రపంచంలో తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపును సంపాదించుకున్నాడు. భారత్ తరపున ఆడాలనేది వైభవ్ సూర్యవంశీ కల.. దీని కోసం అతను రాత్రి, పగలు కష్టపడి పనిచేస్తున్నాడు. వైభవ్ సూర్యవంశీకి చిన్నప్పటి నుంచి క్రీడలంటే ఆసక్తి ఉండేది. చాలా చిన్న వయస్సులోనే బ్యాటింగ్ మొదలుపెట్టాడు. నేడు వైభవ్ సూర్యవంశీ చాలా మందికి ప్రేరణగా మారాడువైభవ్ సూర్యవంశీ ప్రస్తుతం 9వ తరగతి విద్యార్థి. పాట్నాలోని ఒక ప్రైవేట్ పాఠశాలలో చదువుతున్నాడు. సోషల్ మీడియాలో, అనేక నివేదికలలో వైభవ్ సూర్యవంశీ తన చదువును వదిలివేశాడని వాదిస్తున్నారు. కానీ వాస్తవం ఏమిటంటే వైభవ్



సూర్యవంశీ తన చదువుతో పాటు క్రికెట్ ను కూడా చాలా సీరియస్‌గా తీసుకుంటున్నాడు. వైభవ్ సూర్యవంశీ, అతని కుటుంబం చదువు, క్రీడల మధ్య సమతుల్యతను కాపాడుతోవడానికి పూర్తి జాగ్రత్తలు తీసుకుంటున్నారు.వైభవ్ సూర్యవంశీ క్రికెట్ కెరీర్ చాలా అద్భుతంగా ఉంది. వైభవ్ సూర్యవంశీ అండర్-14, అండర్-16 స్థాయిలలో అద్భుతంగా రాణించాడు. ఈ క్రమంలోనే ఐపీఎల్ జట్టు దృష్టికి వచ్చే అవకాశాన్ని పొందాడు. ట్రయల్స్ సమయంలో వైభవ్ సూర్యవంశీ తన విధ్వంసకర బ్యాటింగ్ తో సెలెక్టర్లను ఆకట్టుకున్నాడు. దీని ఆధారంగావైభవ్ సూర్యవంశీకి ఐపీఎల్‌లో ఆడే అవకాశం లభించింది. ఐపీఎల్‌లో అరంగేట్రం చేసిన తర్వాత వైభవ్ సూర్యవంశీ ప్రదర్శన క్రికెట్ ప్రేమికులందరి హృదయాలను గెలుచుకున్నాడు. వైభవ్ బ్యాట్ నుంచి వచ్చిన ఫోర్లు, సిక్సర్లు వయస్సు కేవలం సంఖ్య మాత్రమే అని నిరూపించాయి.

# మండే ఎండల్లో మిమ్మల్ని కూల్ చేసే కీరా దోసతో ఆరోగ్య అద్భుతాలు!



కీరా దోసకాయ.. వేసవిలో కీరా దోసకాయ తింటే ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయి. ఈ వేసవి కాలంలో నీళ్ళు ఎన్ని తాగిన వెంటనే దాహం వేస్తుంది. కీరా దోసకాయలో వాటర్ కంటెంట్ ఎక్కువగా ఉండటం వలన ఈ కీరా దోసకాయలు శరీరాన్ని డీ హైడ్రేట్ కాకుండా కాపాడుతాయి. కీరాదోసతో ఆరోగ్య ప్రయోజనాలు ముఖ్యంగా ఈ వేసవి కాలంలో కీరా దోసకాయ పంట బాగా వస్తుంది. సామాన్యులకు సైతం అందుబాటులో ఉండే కీరా దోసకాయ తినడం వలన అనేక ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయి. కీరా దోసకాయ తినడం వలన జీరక్రియ మెరుగుపడుతుంది. మలబద్ధక సమస్యను అరికడుతుంది. అధిక బరువును నియంత్రిస్తుంది. కీరా దోసకాయను ఆహారంలో భాగంలో చేర్చుకోవడం వలన ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయి. కంటి చూపు మెరుగుపడుతుంది. ఈ ఆరోగ్య సమస్యలకు చెక్ పెట్టే కీరా దోస కీరా దోసలో ఫైబర్ ఎక్కువగా ఉండటంతో కడుపులో ఉబ్బరం, గ్యాస్ వంటి సమస్యలను తగ్గిస్తుంది. కీరా దోసకాయలో ఉండే మిటమిన్ సి రోగనిరోధక శక్తిని పెంచుతుంది.కీరా దోసకాయలలో ఉండే మిటమిన్ కే వలన ఎముకల సంబంధిత వ్యాధులు రాకుండా ఉంటాయి. మరియు ఎముకలు బలంగా తయారవుతాయి.చర్మ సంబంధిత వ్యాధులు రాకుండా కీరా దోస నివారిస్తుంది. చర్మం ముడతలు రాకుండా సహాయ పడుతుంది. చర్మం పొడిబారకుండా కాంతివంతంగా ఉంటుంది.. కీరాదోసతో షుగర్ కంట్రోల్ డయాబెటిస్ వ్యాధితో బాధ పడేవారికి కీరా దోసకాయ తినడం వలన మంచి ప్రయోజనం కలుగుతుంది. ఉదయం,మధ్యాహ్నం సమయాల్లో ఆహారంలో కీర దోస కాయను చేర్చుకుంటే మీ షుగర్ కంట్రోల్ అవుతుంది. కీరా దోసకాయలో చాలా పోషకాలు ఉండటం వలన మన ఆరోగ్యానికి ఎంతగానో దోహదం చేస్తుంది. కీరా దోసకాయలను తినటం వలన రక్త ప్రసరణ మెరుగుపడుతుంది. ఇది గుండె సంబంధిత వ్యాధులు రాకుండా చేస్తుంది. అయితే ఈ జబ్బులు గ్యారెంటీ మానసిక ఒత్తిడికి చెక్ మన శరీరంలో ఉన్న టాక్సిన్స్ ను బయటకు పంపి శరీరాన్ని రిపేర్ చేస్తుంది. ఎండాకాలంలో కీరా దోసకాయ శరీరంలో వేడిని తగ్గించి శరీరాన్ని చల్లబరుస్తుంది. కీరా దోస మానసిక ఒత్తిడిని తగ్గిస్తుంది. కీరా దోసలో క్యాన్సర్ ను నిరోధించే గుణాలున్నాయి.కీరా దోస హై బీపీని తగ్గించటానికి, తలనొప్పి వంటి నొప్పుల నుండి ఉపశమనానికి ఎంతగానో దోహదం చేస్తుంది.

# దీనిని రోజూ ఆహారంలో తీసుకుంటే.. బీపీ, షుగర్ కంట్రోల్, వెయిట్ లాస్ పక్కా!



ఆయుర్వేదంలో మన ఆరోగ్యాన్ని కాపాడే ఎన్నో రకాల పదార్థాలు ఉన్నాయి. అటువంటి వాటిలో శొంఠి ఒకటి. ఎండిపోయిన అల్లాన్ని శొంఠి అంటారు. దీనిని పొడిగా చేసి మనం పరిమిత మోతాదులో నిత్యం తీసుకుంటూ ఉంటే అనేక ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయి. ఎన్నో పోషకాలతో కూడుకున్న శొంఠిలో మన ఆరోగ్యానికి మేలు చేసే, వ్యాధులను నయం చేసే సామర్థ్యం ఉంది. శొంఠితో బోలెడు ఆరోగ్య ప్రయోజనాలు శొంఠి పొడిలో అనేక ఔషధ గుణాలు ఉంటాయి. మనకు కలిగే అనారోగ్యాల నుండి శొంఠి రక్షిస్తుంది. ముఖ్యంగా జలుబు, దగ్గు, ఇన్ఫ్లుఎంజా వంటి సమస్యలను తగ్గించడంతో పాటు రోగనిరోధక శక్తిని పెంపొందించి వివిధ రకాల ఇన్ఫెక్షన్ల నుంచి మన శరీరాన్ని కాపాడుతుంది. శ్వాసకోశ సమస్యలను తగ్గించడానికి కూడా శొంఠి ఉపయోగపడుతుంది. ఇది మన జీర్ణ వ్యవస్థను ఉత్తేజితం చేసి, జీర్ణక్రియ వేగాన్ని పెంచుతుంది. ఈ సమస్యలకు శొంఠితో చక్కని పరిష్కారం మలబద్ధకం, అజీర్ణం వంటి సమస్యలను తగ్గిస్తుంది. శొంఠి వికారం, వాంతులు వంటి సమస్యల నుండి ఉపశమనం కలిగిస్తుంది. భోజనంలో శొంఠి పొడి తీసుకుంటే మలబద్ధకం వంటి సమస్యలు దూరమవుతాయి. ఇది శరీరంలోని ఇన్ఫ్లమేషన్ ను తగ్గిస్తుంది. ప్రతిరోజు గోరువెచ్చని నీటిలో కాస్త శొంఠి పొడిని కలుపుకొని ఉదయాన్నే తీసుకుంటే శరీరంలో మార్పు వస్తుంది. డయాబెటిస్ ను కంట్రోల్ చేసే శొంఠి శొంఠి కొవ్వు కరగడానికి ఎంతగానో దోహదం చేస్తుంది. ఫలితంగా బరువు తగ్గుతారు.శొంఠి ఆకలిని పెంచుతుంది. శొంఠి రక్తంలో షుగర్ లెవెల్స్ ను తగ్గించి డయాబెటిస్ ను కంట్రోల్ చేస్తుంది. అంతేకాదు నెలసరి సమయంలో వచ్చే నడుము నొప్పి, తలనొప్పులు వంటి వాటిని తగ్గించడంలో శొంఠి ఎంతగానో ఉపయోగపడుతుంది. కడుపు నొప్పిని తగ్గించడంతోపాటు కడుపులో అసౌకర్యం,✓ పోషిస్తుంది. మండే ఎండల్లో మిమ్మల్ని కూల్ చేసే కీరా దోసతో ఆరోగ్య అద్భుతాలు! మెటబాలిజం పెంచే శొంఠి శొంఠి మన శరీరానికి వేడిని ఇవ్వటానికి సహాయపడుతుంది. మన మెటబాలిజం పెంచి, వేగంగా బరువు తగ్గేందుకు దోహదం చేసే శొంఠి నిత్యం పరిమిత మోతాదులో తీసుకోగలిగితే అన్ని విధాల లాభదాయకంగా ఉంటుంది.

# వేసవిలో బెస్ట్ పానీయం కొబ్బరినీళ్ళు.. ఆరోగ్య ప్రయోజనాలు ఫుల్లు!

వేసవి కాలంలో విపరీతమైన ఎండలకు చిన్న పెద్ద అని వయస్సుతో సంబంధం లేకుండా ఎలాంటివారైనా తట్టుకోలేకపోతుంటారు. ఈ వేసవికి తట్టుకోవడానికి మన శరీరానికి కావలసిన మిటమిన్లు, పోషకాలు కొబ్బరి నీళ్లలో సమృద్ధిగా దొరుతాయి. డీ హైడ్రేషన్ ను నివారించడానికి కొబ్బరి నీళ్లు ఎంతో బాగా దోహదం చేస్తాయి. కొబ్బరి నీళ్లలో యాంటి ఆక్సిడెంట్ లు ఉంటాయి. మరియు రోగ నిరోధక శక్తినీ బలోపేతం చేయడానికి కొబ్బరి నీళ్లు దోహదపడతాయి.. కొబ్బరి నీళ్లను ఈ సమయాల్లో తాగితే మంచి ప్రయోజనం రోగ నిరోధక శక్తిని పెంపొందించుకోవడానికి ఉదయాన్నే అంటే పరగడుపున ఒక గ్లాస్ కొబ్బరి నీళ్లు తాగాలి. ఈ విధంగా క్రమం తప్పకుండా తాగితే రోగ నిరోధక శక్తి పెరుగుతుంది జీర్ణక్రియ మెరుగుపడుతుంది. అధిక బరువును నియంత్రిస్తుంది. పరగడుపున కొబ్బరి నీళ్ళతో రోజంతా శరీరం యాక్టివ్ గా ఉంటుంది. అలాగే ఉదయం వ్యాయామం చేసిన వెంటనే మీరు కోల్పోయిన శక్తిని తిరిగి పొందడానికి కొబ్బరి నీళ్లు తాగితే ఆరోగ్యంగా ఉంటారు. అలసట తగ్గుతుంది. రాళ్ళను సైతం కరిగించే శక్తి కొబ్బరినీళ్ళకు ఉంటుంది శరీరంలో వేడిని తగ్గించడానికి కొబ్బరి నీళు ్లు బాగా ఉపయోగపడతాయి . వేసవి కాలంలో ఎన్ని నీళ్లు తాగిన చెమట రూపంలో నీరు వెళ్ళిపోతుంది.

# నలభై దాటాక నిత్య యవ్వనం ఉండాలంటే ఈ పద్ధతులు పాటించండి!

నాలుగు పదుల వయస్సు వచ్చేసరికి వయస్సు అయిపోతుంది అనే భావనలో మీలో వస్తుంది. ఆ భావనతోనే మీపట్ల మీరు అశ్రద్ధ చూపిస్తుంటారు. కానీ అసలైన యవ్వనం నలభైలోనే మొదలౌతుంది. ఆహార విషయంలో నియమాలను ఈ వయస్సు నుండే పాటించాలి. అతిగా కాకుండా మితంగా పౌష్టికాహారం తినాలి. అది కూడా సమయానికి తినాలి. నలభై దాటాక ఇవి చెయ్యాల్సిందే ఈ వయస్సులో శరీరానికి వ్యాయామం చాలా అవసరం. నాలుగు పదుల వయస్సు అనేది కాలానికి సంఖ్య మాత్రమే అది మీ శరీరానికి కాదు అనే భావన మీలో ఉండాలి. అప్పుడే మీరు మీలో మానసిక స్థైర్యాన్ని పెంపొందించుకుంటారు. ప్రతి కుటుంబంలో ఈ వయస్సులోనే ఆర్థిక ఇబ్బందులు, పిల్లల జీవితాలు చక్కబెట్టాలి అనే ఆలోచనలు ఇలా అనేకమైన ఆలోచనలు ప్రతి ఒక్కరిలో నలభై ఏళ్ళు దాటిన నుండే మొదలౌతాయి. మీ బాడీ ఫిట్ గా ఉండాలంటే ఇలా చెయ్యండి మీరు చేసే పని మీద ద్యాస వున్న మీ మెదడు అనేకమైన ఆలోచనలతో సతమతం అవుతూ ఉంటుంది. వీటన్నింటి నీటిని వదిలి మీ మనస్సును మీ అధీనంలోకి తెచ్చుకోవడానికి,మీరు ఉత్సాహంగా ఉండడానికి మీకు రోజు మినిమం ఒక గంట కచ్చితంగా వ్యాయామం చేయడం చాలా ముఖ్యం. ఇలా క్రమం తప్పకుండా రోజు



వ్యాయామం చేయడం వలన మీరు ఆరోగ్యంగా ఉంటారు. మీ బాడీ కూడా ఫిట్ గా కూడా ఉంటుంది. అప్పుడే మీరు యవ్వనంగా కనిపిస్తారు. యవ్వనంగా కనిపించడానికి అన్నింటికంటే ఇది ముఖ్యం అనేక మందిలో ప్రతి రోజు వెంటాడుతున్న అతి భయంకరమైన సమస్య నిద్ర లేమి. ఈ సమస్య ఉన్నవారు అనేక రోగాలతో ఇబ్బంది పడతారు. తెలిసి తెలిసి ఇలాంటి సమస్యలను మనమే కొనితెచ్చుకుంటున్నాం. నిద్రలేమి సమస్య ఉన్నవారు అసలే యవ్వనంగా ఉండలేరు. తొందరగా వయస్సు మీద పడిన వారి లాగ కనిపిస్తుంటారు.. ఖనీలివతీవట ఃఎ ఈ విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోండి ఆరోగ్య వంతమైన జీవితానికి ప్రతి మనిషికి నిద్ర ఒక వరం లాంటిది. కంటి నిండా నిద్ర పోయేవారికి అంటే కనీసం ఏడు గంటల నుండి ఎనిమిది గంటలు పడుకునేవారికి ఒంట్లో ఏ ఆరోగ్య సమస్యలు ఉన్నా మాయమైపోతాయి. నిద్ర బాగా పోయేవారు అన్ని విధాలుగా ఆరోగ్యంగా ఉంటారు. యవ్వనంగా కూడా ఉంటారు. కనుక నిద్ర విషయంలో ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకోవాలి. ప్రేమలో పడిన వారు జీవితకాలం యవ్వనంగా ఉంటారు ప్రేమ అని చెప్పడానికి రెండు అక్షరాలే కానీ ఈప్రేమలోనే జీవితం ఉంటుంది. కష్టం సుఖం ఈ రెండు అక్షరాలలోనే ఉంటుంది. అదే ప్రేమలో తల్లి దండ్రులను ప్రేమించండి,మీ పిల్లలను ప్రేమించండి ,మీ జీవిత భాగస్వామినీ ప్రేమించండి. సాటి మనుషులను ప్రేమించండి. ఆ ప్రేమలోనే సంతోషాన్ని వెతుక్కోండి. ఆ సంతోషమే మీ ఆరోగ్యానికి మంచి మెడిసిన్ లాగ పనిచేస్తుంది. ప్రేమతో యవ్వనం అనేక పరిశోధనలో తేలిన విషయం చాలా మంది నిపుణులు చెప్పిన మాటల ప్రకారం ప్రేమగా అన్యోన్యంగా ఉన్న దంపతులు ఎక్కువ కాలం జీవించారు అని, వారు ఎల్లపుడు యవ్వనంగా కనిపించేవారని చెప్తారు. అందుకే కోపాలు, చిరాకులు పక్కన బెట్టి ప్రేమమయ జీవనాన్ని గడిపితే యవ్వనంగా, ఉత్సాహంగా ఉంటారు. ప్రతి మనిషిలో కాస్త కళ పోషణ ఉండాలి మనుషుల్లో బొత్తిగా కళా పోషణ తగ్గిపోతుంది. ఒకప్పుడు కళలకు ఇచ్చిన ప్రాధాన్యత అంతా ఇంతా కాదు. మనిషి సంతోషంగా జీవించాలంటే కళల పట్ల, తమకు ఉన్న అభిరుచుల పట్ల ఆసక్తితో వాటికి కూడా సమయం కేటాయించాలి, ఇవి మనకు కావాల్సిన మానసిక ఉల్లాసాన్ని ఇచ్చి మనలను ప్రశాంతంగా జీవించేలా చేస్తాయి. కనుక నిత్య యవ్వనం ఉండాలంటే పైన పేర్కొన్నవి పాటించి చూడండి.

# నిశ్శబ్ద మహమ్మారి.. ప్రతి ఐదుగురిలో ఒకరికి.. సంచలన నివేదిక!

భారతదేశంలోని ప్రతి ఐదుగురిలో ఒకరికి 'సన్‌షైన్ విటమిన్' అయిన విటమిన్ డి లోపం వెంటాడుతుంది. ముఖ్యంగా దేశంలోని తూర్పు ప్రాంతాలలో ఈ సమస్య ఎక్కువగా (దాదాపు 39 శాతం) ఉందని ఒక సమగ్ర నివేదిక వెల్లడించింది. ఈ కీలక విటమిన్ లోపానికి సంబంధించిన సమస్యలను విశ్లేషిస్తూ ఢిల్లీకి చెందిన థింక్ ట్యాంకులు ప్రచురించింది. ఐక్రియర్ , అన్స్థా ఫౌండేషన్ సంయుక్తంగా "భారతదేశంలో విటమిన్ డి లోపానికి సంబంధించిన నివేదికను రూపొంచాయి. యువత, నవజాత శిశువులు, వృద్ధులలో తీవ్రత: కౌమారదశలో ఉన్నవారు, నవజాత శిశువులు, వృద్ధులలో విటమిన్ డి సమస్య మరింత తీవ్రంగా ఉందని నివేదిక నొక్కి చెప్పింది. అంతేకాకుండా, అన్ని వయసుల మహిళలు పురుషుల కంటే ఎక్కువగా ఈ లోపానికి గురవుతున్నారని, గ్రామీణ ప్రాంతాలతో పోలిస్తే పట్టణ ప్రాంతాల్లో విటమిన్ డి లోపం ఎక్కువగా ఉందని ద్వితీయ డేటా విశ్లేషణ, విస్తృత అధ్యయనాల ఆధారంగా రూపొందించిన ఈ నివేదిక పేర్కొంది. విటమిన్ డి ప్రాముఖ్యత: విటమిన్ డి అనేది కొవ్వులో కరిగే విటమిన్. ఇది ఎముకల పెరుగుదల, అభివృద్ధికి, వివిధ వ్యాధులకు వ్యతిరేకంగా రోగనిరోధక శక్తిని మెరుగుపరచడానికి, కాల్షియం, ఫాస్పరస్ శోషణకు చాలా అవసరం. మన శరీరం సూర్యరశ్మికి నేరుగా గురైనప్పుడు దీన్ని సహజంగా ఉత్పత్తి చేస్తుంది. చేపలు, కాలేయం, గుడ్డు పచ్చసొన వంటి కొన్ని ఆహార పదార్థాలలో కూడా ఇది లభిస్తుంది. నిశ్శబ్ద మహమ్మారి – కారణాలు అనేకం: "విటమిన్ డి లోపం లక్షలాది మందిని ప్రభావితం చేస్తున్న ఒక నిశ్శబ్ద మహమ్మారి, అయినప్పటికీ ఇది ఎక్కువగా నిర్లక్ష్యం చేయబడుతోంది" అని ఆకాష్ హెల్త్‌కేర్ మేనేజింగ్ డైరెక్టర్, నివేదిక సహ రచయిత డాక్టర్ ఆశిష్ చౌదరి ఆందోళన వ్యక్తం చేశారు. దీని ప్రభావం కేవలం బలహీనమైన ఎముకలకే పరిమితం కాదని, రోగనిరోధక శక్తిని బలహీనపరచడం, దీర్ఘకాలిక వ్యాధుల ప్రమాదాన్ని పెంచడం, కుటుంబాలు , ఆరోగ్య సంరక్షణ వ్యవస్థపై గణనీయమైన ఆర్థిక భారాన్ని మోపడం వంటివి చేస్తుందని ఆయన అన్నారు. 5 5 00:00 / 01:59 ఎండ తగిలినా లోపం ఎందుకు? భారతదేశంలో ఏడాది పొడవునా సమృద్ధిగా సూర్యరశ్మి లభించినప్పటికీ, పెరుగుతున్న కాలుష్యం, పట్టణీకరణ, మారిన జీవనశైలి కారణంగా ప్రజలు ఎండకు తగినంతగా గురికావడం లేదని నివేదిక స్పష్టం చేసింది. పట్టణాల్లో అధిక వాయు కాలుష్యం అతినీలలోహిత కిరణాలను అడ్డుకోవడం వల్ల చర్మం విటమిన్ డిని సంశ్లేషణ చేయలేకపోతోంది. ఇరుకైన నివాసాలు, ఎక్కువ సమయం ఇళ్లలోనే లేదా ఆఫీసుల్లోనే గడపడం కూడా ఎండ తగలడం లేదు. అంతే కాకుండా చర్మం నల్లబడకుండా ఉండటానికి గొడుగులు, సన్‌స్క్రీన్ వాడటం, శరీరాన్ని పూర్తిగా కప్పి ఉంచే దుస్తులు ధరించడం వల్ల విటమిన్ డి లోపానికి కారణమవుతుంది. భారతీయుల చర్మంలో సహజంగా మెలనిన్ ఎక్కువగా ఉండటం వల్ల కూడా విటమిన్ డి ఉత్పత్తి సామర్థ్యం తగ్గుతుంది. ఆహార పరిమితులు, పరిష్కారాలు: విటమిన్ డి అధికంగా ఉండే ఆహార వనరులు తక్కువగా ఉండటం, ముఖ్యంగా ఆకుకూరలు, చేపలు, గుడ్లు, పుట్టగొడుగులు పేదలకు అందుబాటులో లేకపోవడం వల్ల కూడా తగిన విధంగా ఈ విటమిన్ అందడం లేదు. పాలను ఎక్కువసేపు మరిగించడం వంటి వంట పద్ధతులు, లాక్టోస్ అసహనంవంటివి కూడా ఈ సమస్యను తీవ్రతరం చేస్తున్నాయి. కాబట్టి పాలు, నూనెతో పాటు గోధుమ, బియ్యం వంటి నిత్యావసర ఆహార పదార్థాలతో విటమిన్ డి అధికంగా ఉంటుంది. కనుక వీటిని తప్పనిసరిగా ఆహారంలో చేర్చుకోవాలి. విటమిన్ డి సప్లిమెంట్లను జాతీయ అత్యవసర ఔషధాల జాబితా (ఔఒఇఓ)లో చేర్చాలని ఈ సంస్థలు కోరుతున్నాయి.





# సినిమా



## చిన్ననాటి ఫోటోల్లో మరింత క్యూట్ గా మీనాక్షి





అన అందం, అభినయంతో అందరి మనసుల్ని గెలుచుకుంటున్న హర్యానా భామ మీనాక్షి చౌదరి, ఈ ఏడాది ఆల్రెడీ సంక్రాంతికి వస్తున్నాం సినిమాతో ప్రేక్షకుల ముందుకొచ్చి ఆ సినిమాతో బిగ్గెస్ట్ బ్లాక్ బస్టర్ ను అందుకుంది. ప్రస్తుతం మీనాక్షి పలు సినిమాలు, షాప్ ఓపెనింగ్స్ అంటూ క్షణం తీరిక లేకుండా చాలా బిజీ బిజీగా లైఫ్ లో ముందుకెళ్తుంది.ఇదిలా ఉంటే మీనాక్షి సోషల్ మీడియాలో తన బాల్యాన్ని గుర్తు తెచ్చుకుంటూ కొన్ని ఫోటోలను షేర్ చేసింది. మీనాక్షి తన తల్లి బర్త్ డే సందర్భంగా ఆ స్పెషల్ పోస్ట్ ను చేసింది. ఆ పోస్ట్ లో మీనాక్షి చిన్ననాటి ఫోటోల నుంచి ప్రస్తుతం వరకు అన్ని ఫోటోలు ఉన్నాయి. మీనాక్షి చిన్ననాటి ఫోటోల్లో ఎంతో క్యూట్ గా ఉందంటూ నెటిజన్లు ఆ ఫోటోలకు కామెంట్స్ చేస్తున్నారు. తన తల్లికి పుట్టిన రోజు శుభాకాంక్షలు చెప్తూ మీనాక్షి ఆ పోస్ట్ చేసింది. ఫ్యామిలీ మొత్తానికి ప్రేమ పంచుతూ, తనకు ఇంత అందమైన జీవితాన్ని ఇచ్చినందుకు థ్యాంక్స్ చెప్తూ మీనాక్షి తల్లికి బర్త్ డే విషెస్ తెలిపింది. మీనాక్షి పోస్ట్ కు ఎంతోమంది రిప్లైలు ఇస్తూ తన తల్లికి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలుపుతూ ఆ పోస్ట్ కు లైకుల వర్షం కురిపిస్తున్నారు. ఇక కెరీర్ విషయానికొస్తే మీనాక్షి ప్రస్తుతం అక్కినేని నాగచైతన్యతో కలిసి ఓ సినిమా చేస్తుంది. ఈ సినిమాకు విరూపాక్ష డైరెక్టర్ కార్తీక్ దండు దర్శకత్వం వహిస్తున్నాడు. మరికొన్ని ఇంట్రెస్టింగ్ ప్రాజెక్టులు కూడా మీనాక్షి దగ్గరకు వస్తున్నాయి. కానీ ఇంకా ఏవీ అధికారికంగా ప్రకటించలేదు.

## 2026 సంక్రాంతిని టార్గెట్ చేసిన బాలయ్య

నందమూరి బాలకృష్ణ – బోయపాటి శ్రీను 'అఖండ'తో హ్యాట్రిక్ హిట్‌ని సొంతం చేసుకున్న విషయం తెలిసిందే. 'సింహ'తో మొదలైన వీరి కాంబినేషన్ వరుస విజయాల్ని సొంతం చేసుకుంటూ సక్సెస్ ఫుల్‌గా కనసాగుతోంది. 2023లో భారీ డిజాస్టర్‌ని ఎదుర్కొన్న బోయపాటి మళ్లీ సక్సెస్ కోసం బాలయ్యే నమ్ముకున్నాడు. ప్రస్తుతం బాలకృష్ణతో బ్లాక్‌బస్టర్ మూవీ 'అఖండ'కు సీక్వెల్‌గా ఓ భారీ మూవీకి శ్రీకారం చుట్టిన విషయం తెలిసిందే. 'అఖండ తాండవం' పేరుతో రూపొందుతున్న ఈ మూవీని 14 ప్లస్‌రీల్స్ బ్యానర్‌పై గోపీచంద్ ఆచంట, రామ్ ఆచంట నిర్మిస్తున్నారు. కన్నీళ్లు తెప్పించేలా అషురెడ్డి వీడియో.. ప్రగ్యా జైస్వాల్, సంయుక్తమీనన్ హీరోయిన్‌లుగా నటిస్తున్నారు. బాలయ్య డ్యుయెల్ రల్‌లో నటిస్తున్నారు. ఇందులోనూ అఘోరగా కనిపించి శివతాండవం చేయబోతున్నారట. శరవేగంగా షూటింగ్ జరుపుకుంటున్న ఈ మూవీపై ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి. ఈ అంచనాల్ని దృష్టిలో పెట్టుకున్న మేకర్స్ ఈ మూవీని సెప్టెంబర్ 25న విడుదల చేయాలని ప్లాన్ చేశారు. అయితే ఆ డేట్ ని మాత్రం అఖండ 2' రిలీజ్ అయ్యే అవకాశం లేదని తెలుస్తోంది. అనుకున్న సమయానికి వీఎఫ్ ఎక్స్ వర్క్ పూర్తి అయ్యే అవకాశం లేకపోవడంతో టీమ్ ఈ మూవీ రిలీజ్‌ని సెప్టెంబర్ 25 నుంచి వచ్చే ఏడాది సంక్రాంతికి పోస్ట్ పోన్ చేసినట్టుగా వార్తలు వినిపిస్తున్నాయి.



ఈ సినిమా షూటింగ్ సమయంలో బాలయ్యకు బోయపాటికి మధ్య అభిప్రాయ బేధాలు తలెత్తాయని ప్రచారం జరగడం, దానిక ఇపై టీమ్ క్లారిటీ ఇవ్వడం తెలిసిందే. తమన్ సంగీతం అందిస్తున్న ఈ మూవీపై భారీ అంచనాలున్నాయి. తమన్ నేపథ్య సంగీతం 'అఖండ'కు హైలైట్ కావడం, సినిమా విజయంలో భాగం కావడంతో పార్ట్ 2కు కూడా తమన్ కీలకంగా మారే అవకాశ ఉందని ఇన్ సైడ్ టాక్.




## మళ్లీ వార్తల్లో నిలిచిన రూ.1900 కోట్ల రొమాంటిక్ మూవీ

2023లో వచ్చిన అమెరికన్ రొమాంటిక్ కామెడీ మూవీ 'ఎనీ వన్ బట్ యు' వరల్డ్ బాక్సాఫీస్ వద్ద దాదాపుగా రూ.1900 కోట్ల వసూళ్లు నమోదు చేసింది. ఏడాది పాటు ప్రపంచ వ్యాప్తంగా థియేటర్లలో సందడి చేసిన ఈ సినిమా ప్రస్తుతం ఓటీటీలో సందడి చేస్తోంది. సాధారణంగా సినిమాలు ఒకే ఓటీటీలో స్ట్రీమింగ్ అవుతూ ఉంటాయి. కానీ ఈ సినిమా మాత్రం అమెజాన్, జీ5, నెట్‌ఫ్లిక్స్‌లో స్ట్రీమింగ్ అయింది. రెంటల్ విధానంలో ఈ సినిమాను ప్రేక్షకులకు అందుబాటులో ఉంచారు. ఇటీవలే నెట్‌ఫ్లిక్స్‌తో ఒప్పందం ముగియడంతో అందులో నుంచి సినిమాను తొలగించారు. నెట్‌ఫ్లిక్స్ నుంచి తొలగించిన వెంటనే సోనీ లివ్ ద్వారా ఈ సినిమా స్ట్రీమింగ్ మొదలు పెట్టారు. ఇన్ని రోజులు రెంటల్ విధానం ద్వారా మాత్రమే స్ట్రీమింగ్ అవుతూ వచ్చిన ఈ సినిమా ఎట్టకేలకు ఫ్రీగా అందుబాటులోకి వచ్చింది. సోనీ పిక్చర్స్ వారు ఈ సినిమాను విడుదల చేశారు. ఇప్పుడు సోనీ లివ్‌లో ఉచితంగా స్ట్రీమింగ్‌కు ఉంచారు. విడుదలైన ఏడాదిన్నర తర్వాత సినిమా ఓటీటీలో ఫ్రీగా చూసే అవకాశం దక్కడంతో పెద్ద ఎత్తున ప్రేక్షకులు ఇప్పుడు స్ట్రీమింగ్ చేస్తున్నారు. ప్రపంచ వ్యాప్తంగా ఈ సినిమా ఓ రేంజ్‌లో ఆధరణ దక్కించుకుంది. రొమాంటిక్ కామెడీ డ్రామాలకు ఎప్పుడూ మంచి స్పందన లభిస్తూ ఉంటుంది. ఈ సినిమాకు సైతం ప్రేక్షకుల నుంచి పాజిటివ్ రెస్పాన్స్ దక్కడంతో ఓటీటీలో ఉచితంగా అందుబాటులో ఉంచారు. నిరాశలో సమంత ఫ్యాన్స్ అమెజాన్ ప్రైమ్, జీ5 లో ఇప్పటికీ రెంటల్ విధానంలోనే ఈ సినిమా అందుబాటులో ఉంది. కనుక ఈ సినిమాను సోనీ లివ్‌లో ఉచితంగా చూసేందుకు ఇప్పుడు ప్రేక్షకులు ఎగబడుతున్నారు. అప్పట్లో దాదాపుగా రూ.1900 కోట్ల వసూళ్లు నమోదు చేసిన ఈ సినిమా ఓటీటీ స్ట్రీమింగ్ ప్రారంభం అయిన తర్వాత రూ.100 కోట్లకు మించి రెంటల్ విధానం ద్వారా దక్కించుకుని ఉంటుందని టాక్. ప్రపంచ వ్యాప్తంగా సోనీ లివ్ ద్వారా ఎనీ వన్ బట్ యు సినిమాను చూస్తున్న వారి సంఖ్య భారీగా ఉంది. ఒక సినిమా థియేట్రికల్ రిలీజ్ అయ్యి ఏడాదిన్నర తర్వాత ఈ స్థాయిలో స్పందన దక్కించుకోవడం ఇదే ప్రథమం అంటూ పలువురు విశ్లేషకులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.




## శృతి అప్పుడే మొదలెట్టేసిందిగా!



సుమారు రెండేళ్ల పాటూ వెండితెరకు దూరంగా ఉన్న శృతి హాసన్ ఇప్పుడు తిరిగి కంబ్యాక్ ఇవ్వాలని చూస్తోంది. ఆమె అభిమానులు కూడా ఆమెకు వెల్‌కమ్ చెప్పేందుకు రెడీగా ఉన్నారు. 2023లో సలార్: పార్ట్1 సీజ్‌ఫైర్ లో ఆఖరిగా కనిపించిన శృతి హాసన్, ఇప్పుడు రెండేళ్ల తర్వాత కూలీ అనే సినిమాతో ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. కోలీవుడ్ సూపర్ స్టార్ రజినీకాంత్ హీరోగా నటిస్తున్న కూలీ సినిమాలో శృతి హాసన్ హీరోయిన్ గా నటిస్తున్న సంగతి తెలిసిందే. ఈ సినిమాకు లోకేష్ కనగరాజ్ దర్శకత్వంలో వహిస్తున్నాడు. పాన్ ఇండియా ప్రాజెక్టుగా రూపొందుతున్న ఈ సినిమా ఇప్పటికే షూటింగ్ పూర్తి చేసుకుని ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ వర్క్స్ ను జరుపుకుంటుంది. అయితే కూలీ సినిమాకు విపరీతమైన బజ్ నెలకొంది. దానికి కారణం లేకపోలేదు. రజినీకాంత్ హీరోగా తెరకెక్కుతున్న ఈ సినిమాలో నాగార్జున, ఉపేంద్ర, అమీర్ ఖాన్ లాంటి భారీ తారాగణం కీలక పాత్రలు చేస్తుండగా శృతి హాసన్ హీరోయిన్ గా నటిస్తోంది. సత్యరాజ్ సపోర్టింగ్ రోల్ లో నటిస్తున్నారు. పూజా హెగ్డే స్పెషల్ సాంగ్ లో సందడి చేయనుంది. ఈ నేపథ్యంలోనే కూలీపై విపరీతమైన అంచనాలున్నాయి. ఆగస్ట్ 14న ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు రానున్నట్లు మేకర్స్ ఇప్పటికే అనౌన్స్ కూడా చేశారు. ఇదిలా ఉంటే శృతి హాసన్ కూలీ సినిమాలో తన పాత్రకు సంబంధించిన డబ్బింగ్ ను చెప్తున్నట్టు సోషల్ మీడియాలో పోస్ట్ చేసింది. శృతి చేసిన ఈ పోస్ట్ నెట్టింట వైరల్ అవుతుండగా, కూలీలో శృతి ఎలాంటి క్యారెక్టర్ లో కనిపిస్తుందో చూడ్డానికి ఆమె ఫ్యాన్స్ ఎంతో ఆతృతగా ఎదురుచూస్తున్నారు. అయితే కూలీలో శృతి క్యారెక్టర్ చాలా స్పెషల్ గా ఉండనుందని, కొంత కాలం పాటూ ఆ పాత్ర గుర్తుండిపోతుందని భాషల్లో తనదైన ముద్ర వేసిన శృతి హాసన్ సినిమాలతో పాటూ సింగింగ్ పరంగా పలు ప్రాజెక్టుల్లో భాగమవుతూ

## అందుకే హిట్3 చేశా

కెజిఎఫ్ ఫ్రాంచైజ్ సినిమాల్లో హీరోయిన్ గా నటించి మంచి పేరు తెచ్చుకున్న శ్రీనిధి శెట్టి ప్రస్తుతం టాలీవుడ్ లోకి ఎంటరై ఇక్కడ కూడా తన అదృష్టాన్ని పరీక్షించుకోవాలనుకుంటోంది. హిట్3 సినిమాతో శ్రీనిధి తెలుగు ప్రేక్షకులకు పరిచయం కానుంది. నాని హీరోగా తెరకెక్కుతున్న హిట్: ది థర్డ్ కేస్ సినిమాలో నాని సరసన శ్రీనిధి శెట్టి నటించింది. హిట్ యూనివర్స్ లో భాగంగా శైలేష్ కొలను ఇప్పటికే రెండు సినిమాలు తీసి ఆ రెండు సినిమాలతో మంచి హిట్స్ అందుకున్నాడు. ఇప్పుడు మూడో సినిమాను నాని హీరోగా చేస్తున్నాడు. ఆ సినిమాలో శ్రీనిధి శెట్టి నానికి జోడీగా కనిపించనుంది. భారీ అంచనాలతో తెరకెక్కిన ఈ సినిమాపై ఇప్పటికే మంచి బజ్ నెలకొనగా హిట్3 మే 1న ప్రేక్షకుల ముందుకు రానుంది. ప్రమోషన్స్ లో భాగంగా శ్రీనిధి శెట్టి పలు ఇంటర్వ్యూల్లో పాల్గొని ఆసక్తికర విషయాలను వెల్లడిస్తోంది.

Printed and Published and Owned by **Dr. K. HARINATHA REDDY** on behalf of **Abhyudaya Publications, cell : 098483 34101, Printed at Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh and Published From **Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh, **Editor : Gudur Gopal, RNI No. APTEL/2012/46940,** e-mail: **sreechakratelugu@gmail.com.**